విశాలాంధ్ర
ప్రకాశం
బాపట్ల
ఆదివారం 15 2024 8 పేజీలు epaper.visalaandhra.com

సాగునీటి సంఘాలు
టీడీపీ వశం

- 342 సంఘాలు ఏకగ్రీవమే
- పోటీకి వైసీపీ దూరం
- ప్రశాంతంగా ముగిసిన ఎన్నికలు

విశాలాంధ్ర బ్యూరో-ఒంగోలు : జిల్లాలో సాగునీటి సంఘాలు టీడీపీ వశమయ్యాయి. శనివారం జిల్లా వ్యాప్తంగా 342 సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరగ్గా అన్నీ ఏకగ్రీవంగా ముగిశాయి. ఈ సాగునీటి సంఘాల ఎన్నికకు వైసీపీ బహిష్కరించిన విషయం విదితమే. అయినప్పటికీ అధికారులు నిబంధనల ప్రకారం సాగునీటి సంఘాలకు శనివారం ఎన్నిక నిర్వహించారు. ఎన్నికకు అధికారులు కట్టుదిట్టమైన ఏర్పాట్లు పూర్తి చేశారు. మొత్తం 2.5 లక్షల మంది ఓటర్లు ఉండగా పోటీ లేకపోవడంతో ఎక్కడ ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ఎన్నిక సజావుగా జరిగింది. కొత్తగా ఎన్నికైన వారు అధికారికంగా బాధ్యతలు చేపట్టనున్నారు. గతంలో తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో సాగునీటి ఎన్నికలు జరగ్గా అనంతరం వైసీపీ అధికారంలోకి వచ్చిన తరువాత వాటిని రద్దు చేసి అధికారులను సాగునీటి సంఘాలకు ఇన్‌చార్జిలుగా నియమించింది. ప్రస్తుతం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వెంటనే సాగునీటి సంఘాలపై దృష్టి సారించారు. రెండుసార్లు తేదీలు ప్రకటించినప్పటికీ అనివార్యంగా వాయిదా పడుతూ వచ్చింది. శనివారం రాష్ట్ర ప్రభుత్వం సాగునీటి సంఘాలకు ఎన్నికలకు గ్రీన్ సిగ్నల్ ఇవ్వడంతో రాష్ట్రంలో ప్రస్తుతం ఉన్న రాజకీయ పరిణామాల నేపథ్యంలో ఈ ఎన్నికకు వైసీపీ దూరంగా ఉంది. దీంతో టీడీపీ ఎంతో పోటీకి ఇతర రాజకీయ పార్టీలు మొగ్గు చూపకపోవడంతో జిల్లాలో 342 సాగునీటి సంఘాలు టీడీపీ వశమయ్యాయి. వైసీపీ అధికారంలో ఉన్నప్పుడు జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం ఎన్నికలను బహిష్కరించింది. దీంతో అప్పటిలో వైసీపీకి జిల్లాలోని అత్యధిక పంచాయితీలు, ఎంపీటీసీ, జడ్పీటీసీ స్థానాలు దక్కాయి. అదే కోవలో ఈసారి సాగునీటి సంఘాలకు కూటమి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ ఎన్నికల్లో పోటీ చేసినా ఓటమి తప్పదని భయంతో వైసీపీ ఈ ఎన్నికలకు దూరమైంది. ఈ నేపథ్యంలో శనివారం జరిగిన ఈ ఎన్నిక అధికారులు ప్రశాంతంగా నిర్వహించి అధ్యక్షులను ప్రకటించారు.

ప్రభుత్వ పాఠశాల
విద్యార్థుల్లో ప్రగతి : ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వెలిగండ్ల : ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాపరంగా విద్యార్థుల్లో ప్రగతి కనిపించాలని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని కస్తూరిబా బాలికల పాఠశాల, ఇమ్మడి చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలను సందర్శించారు. కస్తూరిబా బాలికల పాఠశాలకు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి దంపతుల పెళ్లిరోజు గుర్తుగా రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొడ్డా వెంకటసుబ్బారెడ్డి పాఠశాలలకు కంప్యూటర్ ఇస్తానని హామీ ఇచ్చారు. ఈ హామీ మేరకు 25 వేల విలువ చేసే కంప్యూటర్ ని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి చేతుల మీదుగా పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీరామ సుశీల కు అందించారు. అనంతరం ఇమ్మడి చెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో స్టడీ అవర్స్ పరిశీలించి విద్యార్థులతో ముచ్చటించారు. పాఠాలు అర్థమవుతున్నాయా భోజనం సరిగా ఉందా ఎంతమంది విద్యార్థులు ట్రిబుల్ ఐటీ సీటు సాధిస్తారని విద్యార్థులతో మాట్లాడారు. ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఉపాధ్యాయులు విద్య పట్ల ప్రత్యేక శ్రద్ధ వహించి విద్యార్థుల సామర్థ్యాన్ని బట్టి సులభ తరంగా

- మిగతా 2 లో

జర్నలిస్టులపై దాడి చేసిన వారిని శిక్షించాలని ఎస్పీకి వినతి

విశాలాంధ్ర-ఒంగోలు : ఇటీవల హైదరాబాదులో టీవీ9, సుమన్ చానెల్ ప్రతినిధులు, అలాగే పులివెందుల నియోజక వర్గంలో సాగునీటి ఎన్నికల కవరేజీ కోసం వెళ్ళిన జర్నలిస్టులపై అనాగరికంగా దాడి చేయడాన్ని నిరసిస్తూ, అలాగే దాడికి పాల్పడిన వారిపై కేసు నమోదు చేయాలని కోరుతూ ఏపీయు డబ్ల్యూజే జిల్లా కమిటీ ఆధ్వర్యంలో శనివారం సాయంత్రం జిల్లా పోలీసు కార్యాలయంలో ఎస్పీ ఏ ఆర్. దామోదర్‌ను కలిసి వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా ఎస్పీని కలసిన వారిలో యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఏ.సురేష్, జిల్లా అధ్యక్షులు ఎన్ వి రమణ, కార్యదర్శి డి. కనకయ్య, ఎలక్ట్రానిక్ మీడియా

- మిగతా 2 లో

తల్లిదండ్రులను కడతేర్చిన
తనయుడు?

మంటకలిసిన మానవత్వం

- బాపట్ల అప్పికట్లలో దారుణం ఘటన
- రోకలిబండతో మోది చంపిన ఘటన
- పోలీసుల అదుపులో నిందితుడు

విశాలాంధ్ర - బాపట్ల : మానవత్వం మంటకలిసింది. జన్మనిచ్చిన తల్లిదండ్రులను అతి క్రూరంగా రోకలిబండతో చంపిన ఘటన బాపట్ల మండలం అప్పికట్ల గ్రామంలో శనివారం తెల్లవారుఝామున చోటు చేసుకుంది. అప్పికట్ల గ్రామానికి చెందిన పాగోలు విజయభాస్కరరావు (74), పాగోలు వెంకటసాయికుమారి (70) అప్పికట్ల గ్రామంలోని స్వగృహంలో నివాసం ఉంటున్నారు. పాగోలు విజయభాస్కరరావు హైస్కూల్ హెచ్ఎంగా విధులు నిర్వర్తించి రిటైర్డ్ అయ్యారు. వీరికి ఒక కుమార్తె లోక కళ్యాణి, కుమారుడు కిరణ్ చంద్ర వున్నారు. కుమారుడు రాలలోని పోస్టాఫీసులో ఉద్యోగం చేస్తున్నాడు. ప్రతి రోజు అప్పికట్లలోని తల్లిదండ్రుల వద్ద నుంచే డ్యూటీకి వెళుతుంటాడు. కిరణ్ చంద్ర భార్య పిల్లలు విజయవాడలో నివాసం ఉంటున్నారు. కుమార్తె బాపట్లలో నివాసం ఉంటున్నారు. మృతులకు అప్పికట్ల గ్రామంలో మూడు అంతస్తుల భవనం, విజయవాడలో మరోక ఇల్లు, ప్లాట్లు, పొలాలు ఉన్నాయి. మృతుడికి నెలకు రూ.60 వేలు పెన్షన్, ఇంటి అద్దెలు సుమారు రూ.20 వేలకు పైగా వస్తున్నాయి. ప్రతినెల వచ్చిన సొమ్మును కుమార్తెకు పెడుతున్నారు. మీ పేరుతో ఉన్న ఆస్తిమొత్తం నా పేరుతో రిజిస్ట్రేషన్ చేయండంటూ కొడుకు తరచూ తల్లిదండ్రులతో వాగ్వివాదానికి దిగుతుండేవాడు. ఇప్పటికి రెండు పర్యాయాలు ఆస్తి మొత్తం నా పేరుతో రాయకపోతే మిమ్ములను ఇద్దరిని చంపేస్తానంటూ పలుమార్లు హెచ్చరించారని కుమార్తె లోక కళ్యాణి పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పేర్కొంది. పలుమార్లు హెచ్చరించినప్పటికీ తల్లిదండ్రులు ఆస్తిని రాసేందుకు సుముఖత చూపకపోవడంతో ఆగ్రహంతో రగిలిపోయిన కుమారుడు శుక్రవారం రాత్రి తల్లిదండ్రులతో తీవ్ర వాగ్వివాదానికి దిగారు. తల్లిదండ్రులు మేము పోయిన తర్వాత ఆస్తిమొత్తం నీకే కదా వచ్చేది దాని గురించి ఇప్పుడెందుకు అరుస్తున్నావ్ అంటూ మందలించారు. ఎన్నిసార్లు చెప్పిన వీరు నా మాట వినడం లేదనే అక్కసుతో వీరిని ఎలాగైనా అంతమొందించాలని పథకం పన్నాడు. శుక్రవారం అర్ధరాత్రి ఇంట్లో నిద్రిస్తున్న తల్లిదండ్రులను అతి కిరాతకంగా రోకలిబండతో మోది వారి మోహాలు చూడటానికి కూడా గుర్తుపట్టని విధంగా నుజ్జునుజ్జు చేసి హత్యచేశారు. ఈ విషయం తెలుసుకున్న కుమార్తె లోక కళ్యాణి హుటాహుటీన అప్పికట్ల చేరుకొని

- మిగతా 2 లో

నీటి సంఘం అధ్యక్షుడిగా దగ్గుల

విశాలాంధ్ర -మార్కాపురం : మార్కాపురం నీటి సంఘం అధ్యక్షుడిగా తూర్పు వీధికి చెందిన దగ్గుల శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. నీటి సంఘం అధ్యక్ష పదవికి శ్రీనివాసరెడ్డి ఒక్కరే నామినేషన్ దాఖలు చేశారు. పోటీ లేకపోవడంతో దగ్గుల శ్రీనివాసరెడ్డి ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అధ్యక్షుడిగా ఎన్నిక అయిన శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ తనపై రైతులు ఎంతో నమ్మకంతో సాగునీటి సంఘం అధ్యక్ష బాధ్యతలను అప్పజెప్పారని అన్నారు. రైతుల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ వాటి పరిష్కారానికి కృషి చేయడమే కాకుండా వ్యవసాయ రంగ అభివృద్ధికి తను శాయశక్తుల కృషి చేస్తానని ఆయన అన్నారు. తన ఎన్నికకు సహకరించిన ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మరియు రైతులకు నీటి సంఘం అధ్యక్షులు శ్రీనివాస రెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

బూత్‌ల వారీగా టీడీపీ సభ్యత నమోదు

విశాలాంధ్ర- సీఎస్‌పురం: కనిగిరి నియోజకవర్గ శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆదేశాల మేరకు కోవిలంపాడు పంచాయతీ పరిధిలో 86,87,91 బూత్‌ల వారీగా టీడీపీ సభ్యత్వాలు శనివారం నాటికి మొత్తం 800 నమోదు చేసినట్లు ఒంగోలు పార్లమెంట్ తెలుగు యువత అధికార ప్రతినిధి షేక్ రజ్జబ్ బాషా తెలిపారు. స్వయంగా గ్రామ పంచాయతీలో కోవిలంపాడు, మిట్టపాలెం మరియు శీలంవారి పల్లి గ్రామంలో ఇంటింటికి వెళ్లి టీడీపీ సభ్యత్వాల గురించి, దీని వల్ల కలిగే ప్రయోజనాల గురించి ప్రతి ఒక్కరికి వివరించి నమోదు చేయడం జరిగింది. టీడీపీ సభ్యత్వాల నమోదు విషయంలో చురుకగా పాల్గొన్నందుకు కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి షేక్ రజ్జబ్ బాషాని టీడీపీ ఆఫీస్ లో అభినందించారు.

మెగా లోక్ అదాలత్‌లో 28 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర-ముండ్లమూరు : జాతీయ మెగా లోకాలదాత్ లలో భాగంగా శనివారం నిర్వహించిన లోకాలదాత్ కార్యక్రమంలో 28 కేసులు పరిష్కరిం చబడ్డాయి అని ఎస్సై వై నాగరాజు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో క్షనికావేశంలో చిన్నపాటి సమస్యలు పరిష్కరించు కోవడంలో క్షనికావేషానికి లోనై గొడవలు పడటం మంచి పద్ధతి కాదన్నారు. చిన్న చిన్న సమస్యలు వచ్చినప్పుడు గ్రామ పెద్దల సమక్షంలో పరిష్కరించుకోవాలని తెలిపారు.

శిక్షించాలని ఎస్పీకి వినతి

(మొదటిపేజీ తరువాయి)

అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు బి. వెంకట రావు, కార్యదర్శి ఇ. శంకర్, యూనియన్ నాయకులు పగడాల శ్రీనివాస్, కోసూరు శ్రీనివాస్, సాక్షి సాబీర్, 99 టివి స్టాఫర్ రంగారావు, పట్నం శ్రీనివాసులు (సివిఆర్) పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో నందనవనం నీటి సంఘం అధ్యక్ష ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. మండల పరిధిలోని నందనవనం గ్రామంలో నీటి సంఘం అధ్యక్షుడిగా పెన్నా గురవయ్య ఉపాధ్యక్షుడిగా ఆకుపాటి వెంకటయ్యను సభ్యులుగా గంధం బాలకోటయ్య,కొప్పు సుబ్బమ్మ,సూరగాని బాల నాగయ్య,షేక్ కమాల్ నీయమితులయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి ముప్పరంగ సాయి యాదవ్, పెంచికల రామకృష్ణ,చీకటి వెంకట సుబ్బయ్య, ఆకుపాటి శ్రీను, నాసర్, కొప్పు సత్యం, వెంకట శివ నారాయణ, షేక్ ఖాసీం, షేక్ నాసర్ మరియు తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఎస్సై.కే. మాధవరావు,మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థుల్లో ప్రగతి

(మొదటిపేజీ తరువాయి)

అర్థమయ్యేలా బోధించి మంచి మార్కులతో విద్యా ర్థులు పాసయ్యలా చూడాలన్నారు. మెనూ విషయంలో రాజీ పడకుండా పోషకాలతో కూడిన ఆహారం అందించేటట్టు చూడాలన్నారు. రాష్ట్ర టీడీపీ కార్యదర్శి దొడ్డా వెంకట సుబ్బారెడ్డి, మహారాష్ట్ర టీడిపి ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోనా ప్రతాప్, వెలిగండ్ల ఎంపిటిసి చిలకల వెంకటేశ్వర రెడ్డి, మండల క్లస్టర్ ఇంచార్జ్ కారంపూడి వెంకటేశ్వర్లు, టి సుబ్రమణ్యం, పాఠశాల ప్రత్యేక అధికారిని శ్రీరామ సుశీల, ఉపాధ్యాయినీయులు విద్యార్థులు పాల్గొన్నారు.

గన్నవరం బ్రిడ్జిని పరిశీలించిన

మండలంలోని గన్నవరం బ్రిడ్జి నిర్మాణం 12 ఏళ్ళుగా నిలిచిపోవడంతో కూటమి ఎమ్మెల్యేగా గెలిచిన ఉగ్ర నరసింహ రెడ్డి ఆగిపోయిన బ్రిడ్జి నిర్మాణానికి కోటి 85 లక్షల నిధులు మంజూరు చేయించారు. త్వరలో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభిస్తామని గ్రామస్తులకు ఆయన ఈ సందర్భంగా తెలిపారు. అనంతరం ఇమ్మడి చెరువులో నీటి సంఘాలకు జరుగుతున్న ఎన్నికల ప్రక్రియను పరిశీలించి అక్కడి ఉన్న నాయకులతో ముచ్చటించారు. టిడిపి సీనియర్ నాయకులు ముక్కు పెద్దిరెడ్డి, గవర గట్ల పెదమాల కొండయ్య, గవద గట్ల హరికృష్ణ, ఇమ్మడి చెరువు నీటి సంఘం అధ్యక్షులు ముక్కు వెంకట శ్రీరాములు రెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, పాప పెద్దకోటయ్య, రావి గురు స్వామి, చందా కాశిరెడ్డి, యేరువ చెంచిరెడ్డి గ్రామస్తులు పాల్గొన్నారు.

తనయుడు?

(మొదటిపేజీ తరువాయి)

శవమై కనిపించిన తల్లిదండ్రులను చూసి బోరున విలపించింది. తల్లిదండ్రులను తన సోదరుడు కిరణ్ చంద్ర హతమార్చాడని రూరల్ పోలీసులకు ఫిర్యాదు చేశారు. బాధితురాలి ఫిర్యాదు మేరకు ఘటనా స్థలానికి చేరుకున్న డిఎస్పీ రామాంజనేయులు, సీఐ హరికృష్ణలు నిందితుడు కిరణ్ చంద్రాను అదుపులోకి తీసుకొని కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు. ఇరువురి మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం బాపట్ల ఏరియా వైద్యశాలకు తరలించి పోస్టుమార్టం అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించారు. శనివారం సాయంత్రం అప్పికట్ల గ్రామంలో ఇరువురి మృతదేహాలకు కుటుంబ సభ్యుల సమక్షంలో అంత్యక్రియలు నిర్వహించారు.

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-సంతనూతలపాడు : మండలంలో 12 మేజర్ నీటి సంఘాలు 6 మైనర్ నీటి సంఘాలు ఉండగా మొత్తం 18 నీటి సంఘాలకు పాలకవర్గాలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మేజర్ నీటి సంఘాల అధ్యక్షులుగా సంతనూతలపాడు -1 నీటి సంఘం అధ్యక్షుడిగా చెరుకూరి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షుడిగా ముప్పా రాఘవులు, పిడతల గుడిపాడు నీటి సంఘం అధ్యక్షుడిగా కె పరుశురామిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా నాదెండ్ల రామకృష్ణ, గుమ్మళం పాడు -1 నీటి సంఘం అధ్యక్షుడిగా నువ్వల శ్రీనివాసరావు , ఉపాధ్యక్షుడిగా బొడ్డపాటి శేషారావు చిలకపాడు నీటి సంఘం అధ్యక్షుడిగా బొమ్మినేని తిరుపతి స్వామి, ఉపాధ్యక్షుడిగా నూతలపాటి వెంకటేశ్వర్లు మంగమూరు నీటి సంఘం అధ్యక్షుడిగా అబ్బూరి శ్రీనివాసరావు ఉపాధ్యక్షుడిగా నల్లూరి వెంకట వంశీకృష్ణ మైనంపాడు-1 అధ్యక్షుడిగా ఉప్పలపాటి శేషగిరి ఉపాధ్యక్షుడిగా రాయపాటి ఆదిశేషు రుద్రవరం అధ్యక్షుడిగా కాకర్ల వెంకట చలపతి రావు, ఉపాధ్యక్షుడిగా ఉప్పలపాటి వెంకటేశ్వర్లు, మైనంపాడు- 2 అధ్యక్షుడిగా పోతినేని వెంకట్రావు, ఉపాధ్యక్షుడిగా పోతినేని వెంకట నరసింహారావు, పేర్నమిట్ట- 3 అధ్యక్షులుగా మాదాసు వెంకట రమణయ్య ఉపాధ్యక్షుడిగా పర్వత రెడ్డి శ్రీనివాస రావు, పేర్నమిట్ట -1 అధ్యక్షుడిగా నల్లూరి కృష్ణారావు, ఉపాధ్యక్షుడిగా కందుకూరి సుబ్బారావు, ఎండ్లూరు -1 అధ్యక్షుడిగా గోరంట్ల సుబ్బారావు, ఉపాధ్యక్షుడిగా గుర్రం కృష్ణారావు, పేర్నమిట్ట -2 అధ్యక్షుడిగా అన్ను రమేష్, ఉపాధ్యక్షుడిగా ఆదిరెడ్డి సుబ్బారెడ్డి ఎన్నికయ్యారు. మైనర్ నీటి సంఘాల అధ్యక్షుడిగా సంతనూతలపాడు -2 అధ్యక్షుడిగా మన్నం రంగనాయకమ్మ, ఉపాధ్యక్షుడిగా టీ బ్రహ్మయ్య, ఎండ్లూరు-2 అధ్యక్షుడిగా గుర్రం కోటేశ్వరావు, ఉపాధ్యక్షుడిగా కే తిరుపతయ్య మైనంపాడు- 3 అధ్యక్షుడిగా గోగినేని రమేష్ , ఉపాధ్యక్షుడిగా ఆళ్ల బ్రహ్మయ్య, గుమ్మళంపాడు- 2 అధ్యక్షుడిగా బొడ్డపాటి శ్రీనివాసరావు , ఉపాధ్యక్షుడిగా చిట్టిబోయిన శ్రీనివాసరావు, ఎనికపాడు అధ్యక్షుడుగా బొడ్డపాటి వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడిగా కోయి సింగయ్య మద్దులూరు అధ్యక్షుడుగా నన్నూరి చంద్రశేఖర్ ఉపాధ్యక్షుడుగా అనుమాల సత్యనారాయణలను ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

హాజీపురం నీటి సంఘం అధ్యక్షుడిగా రమేష్‌రెడ్డి

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండలంలో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహకారంతో హాజీపురం నీటి సంఘం అధ్యక్ష ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి.మండల పరిధిలోని హాజీపురం గ్రామంలో నీటి సంఘం అధ్యక్షుడిగా కోటపాటి రమేష్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా గాయం సుబ్బయ్య,సభ్యులుగా చిట్యాల ఇందిరమ్మ,నూనె బాల గురవయ్య,గుమ్మ బ్రహ్మయ్య,చెవుల నరసయ్య, నీయమితులయ్యారు. అనంతరం ఎన్నికల అధికారి వారికి ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా ఎన్నికలో గెలుపొందిన సందర్భంగా ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డిని మర్యాద పూర్వకంగా కలిసి శాలువాతో ఘనంగా సత్కరించి పుష్పగుచ్ఛం అందజేశారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,మాజీ టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు గాయం తిరుపతిరెడ్డి,గాయం రామిరెడ్డి,సర్పంచ్ సాని కొమ్ము బ్రహ్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-తర్లుపాడు : మండలంలోని నాలుగు నీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. అందులో పోతలపాడు నీటి సంఘ అధ్యక్షుడిగా బత్తుల ఎల్లయ్య ఉపాధ్యక్షుడిగా గాయం చిన్న కాశిరెడ్డి, తుమ్మలచెరువు నీటి సంఘ అధ్యక్షుడిగా రావి చిన్నకాశిరెడ్డి, ఉపాధ్యక్షుడిగా పూజా కాశయ్య, కలుజువ్వలపాడు పంచాయతీలోని గుండ్లపల్లి చెరువు నీటి సంఘ అధ్యక్షులుగా ఊడిగవెంకట లక్ష్మమ్మ, ఉపాధ్యక్షురాలుగా అన్నపురెడ్డి రత్తమ్మ, గొల్లపల్లి నీటిసంఘం అధ్యక్షులుగా పొదతరపు వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా మురారి నాసరయ్యలు, కమిటీ సభ్యులు అందరు ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. ఈ ఎన్నికలన్నింటిని సంబంధిత అధికారులైన తహసీల్దార్ యు విజయభాస్కరరావు, ఆయా గ్రామాల వీఆర్వోలు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నీటి సంఘాల అధ్యక్ష, కార్యదర్శులు, కమిటీ సభ్యులు మండల టీడీపీ కన్వీనర్ ఉడుముల చిన్నపరెడ్డి, మాజీ జెడ్పిటిసి రావి భాషాపత్ రెడ్డి, ఉడుముల రామిరెడ్డి, గాయం కృష్ణారెడ్డి, కోలగట్ల నారాయణరెడ్డి, దాసు, కోటిరెడ్డి, రోశపనాయుడు, జి నరసింహులు, బొంబాయి ఒలి, ఖాసిం వలి తదితరులు పాల్గొన్నారు.

చీమకుర్తి మండలం

విశాలాంధ్ర-చీమకుర్తి : శనివారం నిర్వహించిన నీటి సంఘాల ఎలక్షన్స్‌లో చీమకుర్తి మండలంలో గెలిచిన అభ్యర్థులు మైలవరం మన్నం శేషయ్య, కిలారి యలమంద, బండ్లమూడి వనిపెంట చిన్నకోటయ్య, ఇసుకొల్లు వెంకటసుబ్బారెడ్డి, పల్లామల్లి అన్నంనేని రాఘవయ్య, బెల్లంకొండ రామచంద్రరావు, చంద్రపాడు దొడ్డ వెంకట్రావు, పాలపర్తి జైపాల్, అలాగే చీమకుర్తి మండలంలో గెలిచిన అభ్యర్థులు అందరూ టిడిపి కావటం గమనార్హం. ఈ కార్యక్రమంలో చీమకుర్తి మండల టిడిపి సీనియర్ నాయకులు కాట్రగడ్డ రమణయ్య, పూనాటి వెంకట్రావు, గొల్లపూడి సుబ్బారావు, దేవర, చలమయ్య, తదితరులు పాల్గొన్నారు.

పామూరు నీటి సంఘం అధ్యక్షుడిగా పాలపర్తి రమణయ్య

విశాలాంధ్ర-పామూరు : నీటి సంఘం అధ్యక్షుడిగా పాలపర్తి రమణయ్య, ఉపాధ్యక్షుడిగా ఇరి వెంకటేశ్వరరెడ్డిలు ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా రమణయ్య మాట్లాడుతూ కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు నరసింహారెడ్డి సహకారంతో ఆయకట్టు రైతులు సమస్యలు పరిష్కారమునకు కృషి చేస్తానన్నారు. నా ఎన్నికకు సహకరించిన శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, టీడీపీ మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, లక్ష్మీ నర్సాపురం ఎంపీటీసీ బొల్లా నర్సింహారావు చౌదరి లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. కార్యక్రమంలో టిడిపి ఒంగోలు పార్లమెంటు కార్యదర్శి సయ్యద్ అమీర్ బాబు , ఉప్పలపాటి హరిబాబు , మెంటా నరసింహారావు , జనసేన నాయకులు యలమందల రహీముల్లా తదితరులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘం ఎన్నికల ఏకగ్రీవం

విశాలాంధ్ర-దర్శి : దర్శి నియోజకవర్గంలో సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా ఏకగ్రీవంగా జరిగాయి. దర్శి మండలంలో అబ్బాయి పాలెం సాగునీటి సంఘం అధ్యక్షులుగా పాపారావు బొద్దులూరి శేషమ్మ, ముప్పరాజు వెంకటేశ్వర్లు ధరణికోట చిన్నకోట కాశయ్య, విష్ణుయుఫర్ వీరాయపాలెం బోడపాటి వెంకటేశ్వర్లు సూది శ్రీను, కొరివి నారాయణ క్యారం పోలిరెడ్డి, కట్ట సింగనపాలెం అనుముల పెదకోటయ్య రామిశెట్టి శ్రీనివాసరావు కొర్లమడుగు పోతిరెడ్డి సుజాత, ఉపాధ్యక్షుడిగా అయితం సుబ్బారావు, మొహిద్దినిపురం ముప్పరాజు చలమయ్య, బొట్ల రమాదేవి, భోగసముద్రం బాలకోటయ్య, కమ్మ యోగి మల్లయ్య, రాజంపల్లి వన్ కామిరెడ్డి వెలుగొండ రెడ్డి, మల్ల బోయిన బ్రహ్మయ్య, రాజంపల్లి టు ఉన్నం రోశమ్మ, రామచంద్రాపురం మానికొండ మల్లికార్జున రావు, వెంకట రమణయ్య, శ్రీమతినేని రాంబాబు, మధుమంచి శ్రీను, కోట వెంకట నరసమ్మ, వల్లెపు అనిల్ కుమార్ లను అధ్యక్ష ఉపాధ్యక్షులుగా ఎన్నికైనట్లు తహసిల్దార్ శ్రావణ్ కుమార్ తెలిపారు.

గుంటయ్య స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో ప్రతిష్టాత్మకంగా గుంటయ్య స్వామి విగ్రహ ప్రతిష్ట లో కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహ రెడ్డి పాల్గొని దేవుని దర్శించుకుని అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు గుంటేయ్య స్వామి ఆశీర్వాదాలు ఎల్లవేళలా ఉండాలని ప్రజలందరకు ఆయురారోగ్యాలు అష్టైశ్వర్యాలు సిద్ధించాలని ప్రార్థించినట్లు ఆయన తెలిపారు. ఈ క్రమంలో ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ ని సన్మానించారు. సీనియర్ నాయకులు గౌదకట్ల మాల కొండయ్య, టీడీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటసుబ్బారెడ్డి, రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్, జిల్లా టిడిపి అధికార ప్రతినిధి గౌడకట్ల హరికృష్ణ, మండల తెలుగు రైతు అధ్యక్షులు మినిగ కాశయ్య పాల్గొన్నారు.

ప్రశంగా ముగిసిన నీటి సంఘాల ఎన్నికలు

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలో నీటి సంఘాల ప్రాదేశిక ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిసాయి. నాగంబొట్ల పాలెం మేజర్ పరధిలో 12 ప్రాదేశికాలకు, 8 ప్రాదేశికాలకు మాత్రమే ఎన్నిక జరిగినది. మిగిలిన నాలుగు ప్రాదేశికాలలో అధికార పార్టీలో గ్రూపులగోల వలన ఎన్నికలలో ఎవరూ పాల్గొనక పోవటంతో వాయిదా పడినది. మండలం మొత్తంలో 8 మేజర్లుకు నాలుగు ఎంఐ ట్యాంక్‌ల ఎన్నికలు ప్రశాంతంగా ముగిసి అధ్యక్ష,ఉపాధ్యక్షులకు ఎకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధికార పార్టీ మాత్రమే ఈ ఎన్నికలలో పాల్గొనటంతో పలు చోట్ల గ్రూపులను ఎకం చేసి ఎకాభిప్రాయం సేకరించేందుకు దర్శి నియోజక వర్గ టిడిపి ఇన్చార్జి గొట్టిపాటి లక్ష్మి లలిత్ సాగర్ నాయకులతో చర్చలు జరిపారు. బొద్దికూరపాడు -1 కు అధ్యక్షులుగా ఎదురూరి చిన కోటి రెడ్డి, ఉపాధ్యక్షులుగా పొలం రెడ్డి పెదనాగి రెడ్డి లు, బొద్దికూరపాడు-2కు అధ్యక్షులుగా సాగం నరసింహా రెడ్డి, ఉపాధ్యక్షులుగా పోలం రెడ్డి నాగి రెడ్డిలు, నాగంబొట్ల పాలెంకు అధ్యక్షుడిగా బెల్లం కొండ శ్రీను, ఉపాధ్యక్షుడిగా కొణికి శ్రీనివాస్, సోమవరప్పాడు కు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా నారిపెద్ది మధురవేణి, సూరనేని గాయిత్రి లు, మన్నేపల్లి -1కి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా కుమ్మిత క్రిష్ణా రెడ్డి, మానం శ్రీనవాస రావు, మన్నేపల్లి -2కి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అంకేపల్లి సుబ్బా రెడ్డి, అంబటి గాలి రెడ్డిలు, తాళ్లూరు-2 కు అధ్యక్షుడి గా తూము శివ నా గిరెడ్డి , ఉపాధ్యక్షుడిగా సుబ్బా రెడ్డిలు, తాళ్లూరు-1కు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా వీరమాసు శ్రీనివాస రావు, కోమటి గుంట వెంకటేశ్వర్లు. మైనర్ ట్యాంకులకు బొద్దికూరపాడు -3 కి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా గజ్జల బాలి రెడ్డి, బాపనపల్లి పుల్లయ్య లు, మన్నేపల్లి-3కి అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా చంద్రగిరి తిరుపతి రెడ్డి, కాడ్రేడ్డి శ్రీనివాస రెడ్డిలు, లక్కవరం -1 (చిన చెరువు) కు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా తూము లక్ష్మి రెడ్డి, ముప్వా వెంకటేశ్వర్లులు లక్కవరం -2 కు అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా ఆవుల ఆదినారా యణ, తాటికొండ వెంకటరావులు ఎక గ్రీవంగా ఎన్నికైనారు. ఆయా సంఘాల ఎన్నికల అధికారులుగా తహసీల్దార్ సంజీవ రావు, ఎంపీడీఓ సందర రామయ్య, వ్యవసాయాధికారి ప్రసాద రావు, ఎంఈఓ -1 జి సుబ్బయ్య, ఎంఈఓ - సుధాకర రావు, డిప్యూటి తహసీల్దార్ ఇమ్మానియేల్ రాజు, ఎఈ లు సుబ్బా రావు, కిరణ్ కుమార్, కోటేశ్వ. రావు, రామ కుమార్, శంకర రావు, ఈశ్వర రెడ్డి లు వ్యవహరించారు. ఎన్నికల వ్యవహార శైలిని మండల టిడిపి పార్టీ నాయకులు ఆయా గ్రామాలలో పర్యవేక్షించారు.

సాగునీటి సంఘాల ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-కొనకనమిట్ల : మండలంలోని 6 సాగునీటి సంఘాల అధ్యక్ష ఉపాధ్యక్షులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు ఆవుల సురేష్, శ్రీనివాసులు రెడ్డి, ఈశ్వరమ్మ, జ్యోతి సృజన బి నరసింహారావు, ఎస్ కే డాంగే షరీఫ్ లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. అంబాపురం నీటి సంఘం అధ్యక్షుడిగా దుంప కృష్ణారెడ్డి ఉపాధ్యక్షుడిగా తమ్మిరెడ్డి రామాంజనేయరెడ్డి, వాగుమడుగు నీటి సంఘం అధ్యక్షుడిగా అంబోరు చిన్న వెంకటేశ్వర్లు ఉపాధ్యక్షుడు కధమ రమేష్, వద్దిమడుగునీటి సంఘం అధ్యక్షుడు గా ఏరువా గురవయ్య ఉపాధ్యక్షుడిగా కొప్పుల శ్రీనివాసులు రెడ్డి ,పెదారికట్ల నీటి సంఘం అధ్యక్షుడిగా గొంటూ యోగయ్య ఉపాధ్యక్షుడిగా మద్దూరి వెంకటరమ ణారెడ్డి, చిన్నారి కట్ల నీటి సంఘం అధ్యక్షుడిగా దేవి రెడ్డి

శ్రీనివాసుల రెడ్డి ఉపాధ్యక్షుడిగా దగ్గుల జ్యోతి, తువ్వపాడు నీటి సంఘం అధ్యక్షుడిగా మూడ మంచు లక్ష్మయ్య ఉపాధ్యక్షుడిగా స్థానికమ్మ వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఎన్నికల రిటర్నింగ్ అధికారులు తెలిపారు. ఏకగ్రీవంగా ఎన్నికైన అధ్యక్ష ఉపాధ్యక్షులు మరియు సభ్యులకు ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు .ఈ కార్యక్రమంలో వీఆర్వోలు శ్రీనివాసులు రెడ్డి, సిహెచ్ శ్రీనివాస్ రెడ్డి, నర్సిరెడ్డి, జానయ్య, రాజశేఖర్ రెడ్డి, నాగ వెంకట దిలీప్ కుమార్ ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులుపాల్గొన్నారు.

ముఖ్యమంత్రిని కలిసిన దివ్యాంగుల సంఘం నాయకులు

విశాలాంధ్ర -దర్శి : దర్శి నియోజకవర్గం వికలాంగుల సంఘం నాయకులు శనివారం టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిసిన దర్శి నియోజకవర్గం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ సందు వెంకట్రావు కలవడం జరిగింది. ముఖ్యమంత్రి చంద్రబాబు మీరు పార్టీ కోసం చాలా కష్టపడుతున్నారు ఇలాగే కష్టపడుతూ ఉండాలని తగిన ప్రతిఫలం ఉంటుందని సీఎం హామీ ఇవ్వడం జరిగింది. సీఎంను కలిసిన వారిలో దర్శి నియోజకవర్గ అధ్యక్షులు పూసల ఓబయ్య. అన్నమయ్య జిల్లా అధ్యక్షులు ఆర్ సుబ్రహ్మణ్యంరెడ్డి పాల్గొన్నారు.

ఎన్నికైన సభ్యులు శుభాకాంక్షలు

విశాలాంధ్ర-గిద్దలూరు : మండలంలోని ముండ్ల పాడు గ్రామంలోని ఓబుళపతి తిమ్మరాజు చెరువుకు చెందిన నీటి సంఘం చైర్మన్‌గా నల్లగట్ల వెంకట నర్సయ్య, వైస్ చైర్మన్‌గా వెలిగండ్ల బాల అంకిరెడ్డిలు ఎన్నికయ్యారు. ఎన్నికైన సభ్యులను సన్మానించి శుభాకాంక్షలు తెలిపినముండ్లపాడు ఉప సర్పంచ్ కడియం శేషగిరి రావు, బొమ్మినేని వెంకటేశ్వర్లు, అరిగేల వీరనారాయణ, మండ్ల వెంకటేశ్వర్లు, మండ్ల రంగనాయకులు పాల్గొన్నారు.

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-కురిచేడు : మండలంలో తొమ్మిది గ్రామాలలో నీటి సంఘం ఎన్నికలు శనివారం ఏకగ్రీవంగా ఎన్నికలు జరిగాయి. మండలంలో మైనర్ చెరువులు మూడు గ్రామాలలో నీటి సంఘాలు ఎన్నికలు అలాగే ఆరు గ్రామాలలో మేజర్ కాలువలు నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నికల జరిగాయి. అనంతరము ఎన్నికల అధికారులతో ధ్రువపత్రాలను ఆయా చైర్మన్‌లకు, వైస్ చైర్మన్ లకు అందజేశారు. ఆవులమంద గ్రామములో మైనర్ నీడి సంఘం చైర్మన్‌గా చల్ల వెంకట్రామయ్య, వైస్ చైర్మన్‌గా పులిమి చిన్న నాగ లింగయ్య, పడమట నాయుడుపాలెం చైర్మన్‌గా గోసుల వెంకట ముత్యాలు, వైస్ చైర్మన్‌గా షేక్ అల్లాబక్షు. కల్లూరు నీటి సంఘం చైర్మన్‌గా మద్దినేని చిన్న వీరయ్య, వైస్ చైర్మన్‌గా మా కోటేశ్వరరావు ఎన్నికయ్యారు. మేజర్ నీటి సంఘాలు పడమట నాయుడుపాలెం చైర్మన్‌గా గడ్డం వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్‌గా మొగలి కొండలు. కల్లూరు చైర్మన్‌గా వల్లపు నేను శ్రీను, వైస్ చైర్మన్‌గా నక్క పెద్దయ్య, ముట్ల గంగవరం చైర్మన్‌గా ఉన్నగిరి కోటేశ్వరరావు, వైస్‌చైర్మన్‌గా వెంకటేశ్వర్లు, కల్లూరు చైర్మన్‌గా వల్లపునేని శ్రీను, వైస్ చైర్మన్‌గా నక్క పెద్దయ్య, బయ్యవరం చైర్మన్‌గా బొల్లేపల్లి కనకయ్య, వైస్ చైర్మన్‌గా బోరి గొర్ల నరసింహారావు, పడమర వీరపాలెం చైర్మన్‌గా ఉన్న వెంకటేశ్వరరావ, వైస్‌చైర్మన్‌గా ఊట్ల పాపారావు, పడమటి వీరాయపాలెం చైర్మన్‌గా ఊట్ల పుల్లమ్మ వైస్ చైర్మన్‌గా వల్లపు పిచ్చయ్య వీరందరూ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

ప్రవీణ్ నాయక్‌కు ఎరిక్షన్ బాబు నివాళి

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండలంలోని పెద్ద పీఆర్‌సీ తండా గ్రామంలో శనివారం త్రిబుల్ ఐటీ విద్యార్థి రామావత్ ప్రవీణ్ నాయక్ భౌతికకాయానికి యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు నివాళులర్పించారు. ఈ సందర్భంగా తన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆ కుటుంబ సభ్యులను ఓదార్చారు. మంచి మార్కులతో మొదట ప్రయత్నంలోనే శ్రీకాకుళం త్రిపుల్‌ఐటిలో సీటు సంపాదించి మంచి విద్యార్థిగా పేరుపొందిన ప్రవీణ్ నాయక్ మృతి తనను కలచి వేసిందని, విద్యాశాఖ మంత్రి వర్యులు నారా లోకేష్ ప్రవీణ్ నాయక్ మృతి పట్ల సంతాపం వ్యక్తం చేశారన్నారు. ప్రవీణ్ నాయక్ మృతి వారి కుటుంబానికి తీరని లోటని, ప్రభుత్వం తరపున వారి కుటుంబానికి అండగా ఉంటామని ఎరిక్షన్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల కన్వీనర్ పయావుల ప్రసాదు, టిడిపి నాయకులు రెంటపల్లి సుబ్బారెడ్డి మంత్రు నాయక్ బొద్దు నాయక్ గ్రామస్తులు టిడిపి నాయకులు పాల్గొన్నారు.

సినిమా హాళ్లలో భద్రతా ప్రమాణాలు పరిశీలించాలి : ప్రభాకర్

విశాలాంధ్ర-టంగుటూరు: సినిమా హాళ్లలో భద్రత ప్రమాణాలను అధికారులు పరిశీలించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని సీపీఐ టంగుటూరు మండల కార్యదర్శి టి ప్రభాకర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టంగుటూరులోని వెంకటేశ్వర థియేటర్‌లో పుష్ప సినిమా చూస్తున్న ప్రేక్షకుడి తలపై సౌండ్ బాక్స్ పడి ఆసుపత్రి పాలయ్యారు అన్నారు. ప్రస్తుతం ఆ ప్రేక్షకుడి తలకు తీవ్ర గాయాల వలన కోమాలో చావు బతుకుల మధ్య పోరాడుతున్నాడు. ఘటన జరిగి వారం రోజులు గడుస్తున్న రెవెన్యూ అధికారులు పోలీసు వారు ఎటువంటి చర్యలు తీసుకోకుండా నిమ్మకు నీరెత్తినట్టు ఉన్నారని అన్నారు. థియేటర్లలో భద్రత డొల్లతనం అర్థమవుతుందని ఒకపక్క అధిక రేట్లతో టిక్కెట్లు విక్రయిస్తూ మరొక పక్క భద్రత ప్రమాణాలను పాటించకుండా ప్రేక్షకులను ఇబ్బంది పెట్టడం సబబు కాదని అన్నారు. దీనిపై రెవెన్యూ అధికారులు పోలీసులు చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

16 నుంచి ధనుర్మాస మహోత్సవాలు

విశాలాంధ్ర-పుల్లలచెరువు : మండల కేంద్రంలోని రామాలయంలో, ఉమ్మడివరం గ్రామంలోని కోదండరామాలయంలో ఈ నెల 16 నుంచి జనవరి 15 వరకు ధనుర్మాస ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆలయ పూజారి శంకు తెలిపారు. ధనుర్మాసంలో వేకువ జాము నుంచే స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. మక్కోటి ఏకాదశ సందర్భంగా పుల్లలచెరువు రామాలయంలో స్వామి వారికి ప్రత్యేక అలంకరణ, పూజలు నిర్వహిస్తామని ఆలయ పూజారి అనంతాచార్యులు తెలిపారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-ముండ్లమూరు : మండలంలోని సాగు నీటి సంఘాలు ఎన్నికలు శనివారం జరిగాయి. మండలంలో 17 సాగునీటి సంఘాలు ఉన్నాయి. పోలవరం, నూజిల్లపల్లి, పులిపాడు చెరువులకు, మోదేపల్లి, రాజనగరం మేజర్ల పరిధిలోని సాగునీటి సంఘాలకు ఎన్నికలు జరిగాయి. సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంత వాత వరణములో సజావుగా జరిగాయి.17 సాగునీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. అందులో వేముల బండ కంచు మాటి శ్రీనివాసరావు, వేముల బేతా కోటిరెడ్డి, ఉమామహేశ్వరపురం కంచు మాటి నాగేశ్వరరావు, ఈదర పొన్నం వెంకట నాగేశ్వరరావు, తూర్పు కంభంపాడు ఉన్నం పరిపూర్ణ, పోలవరం(1) ముప్పాళ్ల కోటేశ్వరరావు, పోలవరం(2) వట్టి కొండ కోటేశ్వరరావు, మారెళ్ళ వట్టి గొర్ల ఏడుకొండలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. బాపట్ల జిల్లా అద్దంకి రెండు, పల్నాడు జిల్లా వినుకొండ 2, దర్శి రెండు, సాగునీటి సంఘాల ఎన్నికలకు నోడల్ అధికారిగా పూర్ణ చందు వ్యవహరించారు. సాగునీటి సంఘాల ఎన్నికల సందర్భంగా ఎటువంటి సంఘటనలు జరగకుండా ఎస్ ఐ వై నాగరాజు శాంతి భద్రత లను పర్యవేక్షించారు.

ఏకగ్రీవంగా ఎన్నికలు

విశాలాంధ్ర సింగరాయకొండ : రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన నీటి సంఘాల ఎన్నికలు సింగరాయ కొండ మండల పరిధిలోని గవర్నమెంట్ జూనియర్ కళాశాలలో ఆయా గ్రామ సచివాలయాలలో శనివారం ఎన్నికలు ప్రశాంతంగా నిర్వహించడం జరిగింది. ఈ నేపథ్యంలో మండలంలోని చెరువుల పరివాహక ప్రాంతంలో ఉన్న రైతు ప్రాదేశిక సభ్యులుతో ఏడు నీటి సంఘాలు సోమరాజు పల్లి గ్రామం నుంచి రెండు సెగ్మెంట్లు, పాకల గ్రామంలో రెండు సెగ్మెంట్లు, కలికివాయ గ్రామం, కనుమల్ల గ్రామం, బింగినపల్లి గ్రామంలో ఒక్కొక్క సెగ్మెంట్లకు ఇరిగేషన్ అధికారులు ఎన్నికలు నిర్వహించారు. ఈ క్రమంలో జరిగిన నీటి సంఘాల ఎన్నికల్లో ఏకగ్రీవంగా ఎన్నికైన సోమరాజు పల్లి 1 నుంచి అధ్యక్షుడిగా మందలపు గాంధీ చౌదరి, వైస్ అధ్యక్షుడిగా నర్రా రాంబాబు, సోమ రాజు పల్లి -2 అధ్యక్షుడిగా వేల్పుల వెంకయ్య, వైస్ ప్రెసిడెంట్ గా శీలం వెంకట్రావు, పాకల -1 నుంచి అధ్యక్షుడిగా బత్తుల రాజగోపాల రెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా వడ్లమూడి పోలురాజు, పాకల -2 అధ్యక్షుడిగా బి. మురళీధర్ రావు, వైస్ ప్రెసిడెంట్‌గా బి. శ్రీనివాసరెడ్డి, కలికివాయ గ్రామం అధ్యక్షుడిగా గనిపినేని సీతారామయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా వల్లెపు కోటేశ్వరరావు, కనుమళ్ల అధ్యక్షుడిగా మలినేని సింగయ్య, వైస్ ప్రెసిడెంట్‌గా తన్నీరు నారాయణ, బింగినపల్లి ప్రెసిడెంట్‌గా పి.రోసిరెడ్డి, వైస్ ప్రెసిడెంట్‌గా నూకసాని సుధాకర్ వీరంతా ఎన్నికైనట్లు వెల్లడించారు. తదుపరి ప్రాజెక్టు కమిటీని ఎన్నుకుంటారని ఇరిగేషన్ అధికారి రవికుమార్ తెలిపారు.

పోతవరం నీటి సంఘం అధ్యక్షుడిగా వెంకటసుబ్బయ్య

విశాలాంధ్ర-పీసీపల్లి : మండలంలో నీటి సంఘం అధ్యక్ష ఎన్నికలు శనివారం ప్రశాంతంగా ముగిశాయి. పోతవరం నీటి సంఘం అధ్యక్షుడిగా వేముల వెంకటసుబ్బయ్య ఉపాధ్యక్షుడిగా బ్రహ్మయ్య, సభ్యులుగా బాలనాగమ్మ గంగమ్మ ఎర్రం రెడ్డి బాలిరెడ్డి బోరెడ్డి నాలుగవ కోటయ్య నియమితులయ్యారు. మండలంలో పది పోలింగ్ కేంద్రాల వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా స్థానిక ఎస్సై జి కోటయ్య తన సిబ్బందితో పటిష్ట బందోబస్తు నిర్వహించారు.

ఊర చెరువు ఎన్నిక ఏకగ్రీవం

విశాలాంధ్ర-కొండపి : మండలంలోని తాటాకులపాలెం గ్రామంలోని ఊర చెరువు ఎన్నిక ఏకగ్రీవమైనట్లు కొండపి తహసీల్దారు పి మురళి శనివారం తెలిపారు. అధ్యక్షుడిగా గంగిరెడ్డి కోటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యక్షుడిగా సిరిగిరి భీమారెడ్డి ఏకగ్రీవమైనట్లు తహసీల్దార్ తెలిపారు.

సీఎం చంద్రబాబును కలిసిన వేమూరి సుబ్బారావు

విశాలాంధ్ర-పీసీపల్లి : ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడిని పిసిపల్లి మాజీ ఎంపీటీసీ వేమూరి సుబ్బారావు శనివారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పీసీపల్లి మండలానికి సంబంధించి పలు సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లారు. ముఖ్యంగా వెనుకబడిన పీసిపల్లి మండలాన్ని వెలుగొండ ప్రాజెక్టు పరిధిలో చేర్చి తాగు, సాగునీరుకు జీవనాధారమైన తొమ్మిది చెరువులకు నీళ్లు అందించాలని తద్వారా వలసల నివారణకు అడ్డుకట్ట వేయచ్చు అన్నారు. శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి చొరవతో పిసిపల్లి మండలానికి మండల అభివృద్ధికి నిధులు కేటాయించాలని ఆకాంక్షించారు. మండల తహసీల్దార్ ప్రభుత్వ ఆరోగ్య కేంద్రం భవనాలు శిథిలావస్థలో ఉన్నాయని వర్షాకాలంలో ఇబ్బందులు పడుతూ విధులు అధికారులు నిర్వహించాల్సి వస్తుందని అదే స్థానంలో కొత్త భవనాలు నిర్మించేందుకు నిధులు చేకూర్చాలని ఆకాంక్షించారు. కమ్మవారిపల్లి గ్రామంలో సిసి రోడ్లు సైడ్ కాలవలు డ్రైనేజీలకు నిధులు కేటాయించాలని కోరారు కమ్మవారి పల్లి గ్రామం నుండి కొత్తపల్లి గ్రామానికి వెళ్లేందుకు కొత్త రోడ్డును శాంక్షన్ చేయాలని ఆకాంక్షించారు.

డార్క్ డీల్స్ పోస్టర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-వెలిగండ్ల : సమీరా ఫిలిమ్స్ బ్యానర్ పై నిర్మించిన ఓటిటి చిత్రం డార్క్ డీల్స్ పోస్టర్‌ను కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింక్ష్మీహారెడ్డి కనిగిరిలోని అమరావతి గ్రౌండ్స్‌లో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో యువత డ్రగ్స్ గంజాయికి అలవాటుపడి వాళ్ళ జీవితాలను ఎలా నాశనం చేసుకుంటున్నారు అనే కథాంశంతో రూపొందించిన అటువంటి చిత్రమే అని చిత్రనిర్మాత కసునూరి మౌలాలి తెలిపారు. ఈ కార్యక్రమంలో చిత్ర యూనిట్ పాల్గొన్నారు.

ప్రశాంతంగా నీటి సంఘం ఎన్నికలు

విశాలాంధ్ర- కొమరోలు : కొమరోలు-2 సాగునీటి వినియోగదారుల సంఘం ఎన్నికలు ప్రశాంతంగా శనివారం నిర్వహించామని ఎన్నికల అధికారి జి వీరయ్య తెలిపారు. కొమరోలు-2 దామర్ల చెరువు సాగునీటి సంఘం అధ్యక్షులుగా గోడి శ్రీరామిరెడ్డి, ఉపాధ్యక్షులుగా కూరాకు చిన్న బాలయ్య, మోరం వెంకటలక్ష్మమ్మ, అంబారపు రామకృష్ణారెడ్డి, మజ్జారి వెంకటరామచంద్రుడు, షేక్ కుందాసాహెబ్‌లు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు అధికారి తెలిపారు.

మోపాదు నీటి సంఘం అధ్యక్షుడిగా మొరబోయిన

విశాలాంధ్ర-పామూరు : మండలంలోని మోపాదు నీటి సంఘం అధ్యక్షుడిగా మోర బోయిన నరసింహారావు ఎన్నికయ్యారు. కంబాలదిన్నె నీటి సంఘం అధ్యక్షుడి గా చుంచు కొండయ్య, పడమర కట్టకిందపల్లి నీటి సంఘం అధ్యక్షుడిగా తిరుమల శెట్టి వెంకటేశ్వర్లు, దూబగుంట నీటి సంఘం అధ్యక్షుడిగా చింతలపూడి మల్లికార్జునరెడ్డి, సిద్ధవరం నీటి సంఘం అధ్యక్షుడిగా యరగొర్ల రమేష్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు రాష్ట్ర విభిన్న ప్రతిభావంతుల ప్రధాన కార్యదర్శి అడుసు మల్లీ ప్రభాకర్, మండల తెలుగు రైతు అధ్యక్షుడు మన్నం రమణయ్య, ఒంగోలు పార్లమెంటు టీడీపీ కార్యదర్శి సయ్యద్ అబీర్ బాబు, కంబాలదిన్నె కంబాల దీన్నే టిడిపి హై కోఆర్డినేటర్ గొల్ల వీరబాబు తదితరులు పాల్గొన్నారు

13నీటి సంఘాల అధ్యక్షులుగా కూటమి అభ్యర్థులు ఏకగ్రీవం

విశాలాంధ్ర-పుల్లలచెరువు : పుల్లలచెరువు మండలంలో 13సాగునీటి సంఘాల ఎన్నికలు నిర్వహణ ప్రశాంతంగా ముగిశాయి. మండల కేంద్రమైన జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శనివారం ఉదయం తహసీల్దార్ బాల కిషోర్, డిప్యూటీ తహశిల్దార్ కిరణ్ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగు నీటి సంఘ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. మండల కేంద్రంలో నీటి సంఘాల నిర్వహణ ఎన్నికలలో 6 టీసీలకుగాను 6 మంది మాత్రమే నామినేషన్ వేయడంతో 6 మంది టీసీ సభ్యులను ఏకగ్రీవంగా ప్రకటించారు. సభ్యులందరూ కలిసి అధ్యక్షుడీగా కొలకలూరి కుమార్‌ని, ఉపాధ్యక్షుడిగా కొండ హనుమయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా పుల్లల చెరువు నీటి సంఘం అధ్యక్షుడు కొలకలూరి కుమార్ మాట్లాడుతూ యర్రగొండపాలెం నియోజకవర్గం టీడీపీ ఇన్చార్జి గూడూరి ఏరిక్షణ్ బాబు, పుల్లల చెరువు టీడీపీ మండల అధ్యక్షుడు పయ్యావుల ప్రసాద్, పుల్లల చెరువు కూటమి నాయకులు నాపై నమ్మకంతో ఈ బాధ్యతను నాకు అప్పగించినందుకు ప్రతీ ఒక్కరికీ రుణపడి ఉంటానని అన్నారు. మానేపల్లి నీటి సంఘం అధ్యక్షులుగా తమటం వెంకటరెడ్డి, ముటుకుల నీటి

సంఘం అధ్యక్షులుగా, గుంజి కిష్టయ్య, నర్సాముల తండా నీటి సంఘం అధ్యక్షులు దూమావత్ చంద్ర నాయక్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. పుల్లలచెరువు ఎన్నికల అధికారిగా టి వీరభద్రాచారి సింగా రాజశేఖర్ ఎన్నికల నిర్వహించారు. ఎన్నికల సందర్భంగా ఎటువంటి అవాంఛనీయ జరగకుండా ఎస్ఐ సంపత్ కుమార్ పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసి ఎన్నికలను ప్రశాంతంగా జరిగించినందుకు కృతజ్ఞతలు తెలియజేసారు. అనంతరం టీడీపీ నాయకులు అధ్యక్షుడిని, ఉపాధ్యక్షుడిని పుల్లలచెరువు ఎంపీటీసీ మేడికొండ రాధ, టీడీపీ నాయకులు శాలువాలతో సన్మానించి మండల పార్టీ నాయకులకు అనగా నారాయణరెడ్డి కాకర్ల కోటయ్య, మేడికొండ లక్ష్మీనారాయణ ఉప్పల హనుమంతరావు మేడికొండ అనిల్ కుమార్ గజ్వేల్ భాస్కరరావు నాయకులకు శుభాకాంక్షలు తెలియజేశారు.

నీటి సంఘం అధ్యక్షుడిగా కొప్పర్తి వెంకటరెడ్డి

విశాలాంధ్ర-యర్రగొండపాలెం : యర్రగొండపాలెం నీటి సంఘం అధ్యక్షుడిగా కొప్పర్తి వెంకటరెడ్డి, ఉపాధ్యాక్షుడు ఆముదం గంగిరెడ్డి ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా యర్రగొండపాలెం పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబు నూతన సంఘానికి శుభాకాంక్షలు తెలిపారు. నూతన కమిటీ సభ్యులు యర్రగొండపాలెం నియోజకవర్గ టీడీపీ ఇంచార్జ్ గూడూరి ఎరిక్షన్ బాబుకు ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు పాల్గొన్నారు.

సాగునీటి సంఘాలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలో శనివారం ఎనిమిది సాగునీటి సంఘాలకు ఎన్నికల జరగగా 8 సాగునీటి సంఘాలకు చైర్మన్‌లను తెలుగుదేశం పార్టీకి చెందిన వారిని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికలకు వైఎస్ఆర్ పార్టీ దూరంగా ఉంది మండలంలో సాగునీటి సంఘాల చైర్మన్లుగా ఎన్నికైన వారి వివరాలు ఇమ్మడి చెరువు, ముక్కు వెంకట శ్రీరాములురెడ్డి, పందువ ముక్కు వెంకటేశ్వరరెడ్డి, వెదుళ్ళ చెరువు ముక్కు తిరుపతిరెడ్డి, కొటాలపల్లి మేడి బోయిన రమణయ్య, రామ లింగాపురం గజ్జల చిన్న తిరుపతిరెడ్డి, కంకణంపాడు మేడం మహేష్‌రెడ్డి, బల్లవరం మార్తాల వెంకటనారాయణ, నాగిరెడ్డిపల్లి మడతల రమణయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఎన్నికైన వారికి గ్రామస్తులు, టీడీపీ నాయకులు శుభాకాంక్షలు తెలియజేశారు.

టీడీపీ కైవసం

విశాలాంధ్ర-పెద్దదోర్నాల : మండలంలోని సాగునీటి సంఘాల ఎన్నికలు శనివారం ప్రశాంతంగా జరిగాయి. ఈ సాగునీటి సంఘాల, ఎన్నికల్లో వై చర్లపల్లె గ్రామంలో అధ్యక్షుడిగా సొంటి వెంకటేశ్వర్లు, ఉపాధ్యక్షుడిగా జూకుంట్ల చిన్న దావీదు, గంట వాణి పల్లె అధ్యక్షుడిగా సింగంశెట్టి కోటేశ్వరరావు, ఉపాధ్యక్షుడిగా కోటపాటి వెంకట రత్నం, ఎడవల్లి అధ్యక్షుడిగా కొండ రమేష్, ఉపాధ్యక్షుడిగా తెల్ల మేకల కాశీ లక్ష్మయ్య, ఎడవల్లి రెండు అధ్యక్షుడిగా దండ రమణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా తంగిరాల అశోక్‌రెడ్డి కడప రాజు పల్లి అధ్యక్షుడిగా వడ్డంపుడి చిన్న కాశయ్య, ఉపాధ్యక్షుడిగా మందలపు సుబ్బారెడ్డి, ఆయన ముక్కుల అధ్యక్షుడిగా బోళ్ల బాలకృష్ణారెడ్డి, ఉపాధ్యక్షుడిగా కోటిరెడ్డి, తిమ్మాపురం అధ్యక్షుడిగా ఎం.బాల రంగయ్య, ఉపాధ్యక్షుడిగా పట్టాభి రామాంజనేయులు, చిన్న గుడిపాడు అధ్యక్షుడిగా వడ్డెల్లి ఆవులయ్య, ఉపాధ్యక్షుడిగా గొల్లమారు పెద్ద ఎల్లారెడ్డి, బొమ్మలాపురం అధ్యక్షుడిగా సాయి పూనేని సుందయ్య, ఉపాధ్యక్షుడిగా అమ్మి రెడ్డి వెంకటేశ్వర్ రెడ్డి, బోడె నాయక్ తండ అధ్యక్షుడిగా వడితే బామని బాయ్, ఉపాధ్యక్షుడిగా దుబావత్ సాలా బాయ్‌లను సాగునీటి సంఘం ఎన్నికల ద్వారా అధ్యక్షులు ఉపాధ్యాయులు ఎన్నుకోవడం జరిగిందని తహసీల్దార్ కే శాంతి, తెలియజేశారు.

క్రీస్తు మాటలు మార్గం అనుసరణీయం

ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : ఏసుక్రీస్తు చెప్పిన మాటలు అయన చూపిన మార్గం నేటి సమాజంలో మనమంతా అనుసరించి మంచి మార్గంలో నడవాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్రవర్మ తెలిపారు. వేగేశన ఫౌండేషన్ ఆధ్వర్యంలో శనివారం దైవజనుల సెమీ క్రిస్మస్‌ను బాపట్ల పట్టణంలోని సూర్యకాశీ ఫంక్షన్ హాల్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ క్రైస్తవ సోదరులకు అత్యంత ఇష్టంగా ఎదురుచూసే మాసం డిసెంబర్ నెల అని, ప్రపంచవ్యాప్తంగా క్రిస్మస్ క్రీస్తు జన్మదిన వేడుకలను ఘనంగా జరుపుకుంటారన్నారు. సెమీ క్రిస్మస్ వేడుకలు చేసుకోవడానికి తెలుగు దేశం ప్రభుత్వం అన్ని రకాలుగా సహాయం చేస్తుందని, సేవే మార్గమని బైబిల్ చెప్పిన యేసుప్రభు బైబిల్ ఆ మాటలను అనుసరిస్తూ నిజం చేసే ప్రభుత్వం తెలుగుదేశం ప్రభుత్వం అన్నారు. పేద వర్గాలకు మేలు చేసే విధంగా తాను పని చేస్తానన్నారు. క్రీస్తుబోధనలు నేటి ప్రపంచానికి అవసరమన్నారు. మానవాళికి ప్రేమ, దయ, కరుణ పంచిన మహనీయుడు యేసుక్రీస్తు అన్నారు. కుల, మత వర్ణ విభేదం లేకుండా సేవా భావంతో మెలగడమే నిజమైన క్రైస్తవ్యం అన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య ప్రసంగికులు పాస్టర్ టి.ప్రశాంత్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ ప్రేమ కరుణ ఆప్యాయత సామరస్య విలువలు కలిగి ఉండాలన్నారు.ఈ సందర్భంగా దైవజనులకి ఆయన క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపి కేక్ కట్ చేశారు.ఈ కార్యక్రమంలో బాపట్ల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు, జంగం ప్రవీణ్, పల్లం సరోజిని, కాగిత నాగభూషణం కుమారి, కూచిపూడి ఝాన్సీ, సొపాటి గ్లోరీయానెట్, దగ్గుమల్లి రాణి, అడె వంశీ, ఐనంపూడి షాలేంరాజు, మార్పు ఆనంద్ దైవసేవకులు పాల్గొన్నారు.

చట్టవ్యతిరేక కార్యక్రమాలకు దూరంగా ఉండాలి

విశాలాంధ్ర-కొల్లూరు : అసాంఘిక, చట్టవ్యతిరేక కార్యక్రమాలకు ప్రజలు దూరంగా ఉండటంతోపాటు, అటువంటి సంఘటనలపై పోలీసులకు సమాచారం అందించాలని రేపల్లె డీఎస్పీ ఎ. శ్రీనివాసరావు సూచించారు. శుక్రవారం రాత్రి మండలంలోని కిష్కిందపాలెంలో ఆయన పల్లెనిద్ర కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈసందర్భంగా మాట్లాడుతూ, గ్రామాలలో ప్రజలందరూ ఐకమత్యంతో మెలుగుతూ, వివాదాలకు దూరంగా జీవనం సాగించాలన్నారు. చట్ట వ్యతిరేకంగా అసాధారణ కార్యక్రమాలు చోటు చేసుకున్న పక్షంలో ప్రజలు చట్టాలను తమ చేతుల్లోకి తీసుకొని దోషులుగా మారకుండా పోలీసుల దృష్టికి తీసుకురావాలని కోరారు. ఇటీవల కిష్కిందపాలెం పాఠశాలలో ఉపాధ్యాయుడు విద్యార్థినిలను వేధించిన సంఘటన దురదృష్టకరమన్నారు. కార్యక్రమంలో వేమూరు సీఐ వీవీ. ఆంజనేయులు, కొల్లూరు ఎస్ఐ జి. ఏడుకొండలు పాల్గొన్నారు.

17 నుండి ధనుర్మాసవ్రత పూజలు

విశాలాంధ్ర - రేపల్లె : ఈనెల 17 నుండి ధనుర్మాసం ప్రారంభం అవుతున్న సందర్భంగా నెలరోజుల పాటు ఓల్డ్ టౌన్ లో అంకమ్మ చెట్టు వద్ద గల శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉదయము, రాత్రి వేళల్లో ధనుర్మాస పూజలు, అభిషేకాలు, అర్చనలు స్వామివారికి నిర్వహించడం జరుగుతుందని ఆలయ అర్చకులు ఎన్ సాయి కృష్ణమాచార్యులు తెలిపారు. రాచూరు జమిందార్ మార్కండేయ బహదూర్ పర్యవేక్షణలో గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయము నందు ప్రత్యేక పూజలు అభిషేకాలు స్వామివారికి నిత్య అభిషేకాలు ప్రత్యేక అలంకరణలు నెల రోజులు పాటు జరుగుతాయని కావున భక్తులు ఈ నెల రోజులు పాటు జరిగే ధనుర్మాస వ్రత పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావలసిందిగా ఆలయ అర్చకులు సాయి కృష్ణమాచార్యులు భక్తులకు విజ్ఞప్తి చేశారు. పురాతనమైన ఎంతో ప్రసిద్ధి గాంచిన ఓల్డ్ టౌన్ శ్రీ వేణుగోపాలస్వామి దేవాలయం నందు జరిగే కార్యక్రమా లలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రులు కావాలని అర్చకులు సాయి కృష్ణమాచార్యులు కోరారు. దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో అలంకరించారు.

నీటి సంఘాల ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర-కొల్లూరు : నీటి సంఘాలకు నిర్వహించిన ఎన్నికలు ఏకగ్రీవమైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కొల్లూరు మండలంలోని అనంతవరం, ఈపూరు, కొల్లూరు, దోనేపూడి, రావికంపాడు నీటి సంఘాలకు శనివారం ఎన్నికలు జరిగాయి. ఈఎన్నికలలో కొల్లూరు మండలపరిధిలోని 5 నీటి సంఘాలను కూటమి ప్రభుత్వం ఏకగ్రీవంగా దక్కించుకుంది. కొల్లూరు టీడీపీ అధ్యక్షుడు మైనేని మురళీకృష్ణ నేతృత్వంలో ఎన్నికలు ఏకగ్రీవంగా జరిగాయని ఎన్నికైన నీటి సంఘాల అధ్యక్ష, ఉపాధ్యక్షులు ఆయనకు కృతజ్ఞతలు తెలిపారు. అధ్యక్ష, ఉపాధ్యక్షులుగా అనంతవరం నీటి సంఘానికి నాగళ్ల రత్నబాబు, బొల్లిముంత వెంకటేశ్వరరావు, రావికంపాడు నీటి సంఘానికి కాసరనేని మోహన్‌రావు, బొందలపాటి రామ్మోహన్‌రావు, కొల్లూరు నీటి సంఘానికి యలవర్తి కోటేశ్వరరావు, తాడేపల్లి శ్రీనివాసరావు, దోనేపూడి నీటి సంఘానికి వెనిగళ్ల నీలకృష్ణమూర్తి, అరేపల్లి సుధాకరరావు, ఈపూరు నీటి సంఘానికి మల్లంపాటి హరిబాబు, తలశిల బోస్‌లు ఎన్నికైనట్లు ఎన్నికల అధికారులు తెలిపారు. కార్యక్రమంలో పాలకేంద్రం అధ్యక్షులు సుంకర రామ్మోహన్‌బాబు, టీడీపీ నాయకులు గుమ్మడి శివ, నిమ్మగడ్డ అనీల్ తదితరులు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌లో 185 కేసులు పరిష్కారం

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో శనివారం రేపల్లె కోర్టులో జరిగిన జాతీయ లోక్‌అదాలత్ నందు 185 కేసులు పరిష్కరించి కక్షిదారులకు సుమారు 33 లక్షల రూపాయలు క్లెయిముగా అందజేయడం జరిగిందని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జ్ టి వెంకటేశ్వర్లు తెలిపారు. ఈ అదాలత్ నందు సివిల్ ఆరు కేసులు, క్రిమినల్ 178 కేసులు, ప్రీ లిటిగేషన్ ఒక కేసు, మొత్తం 185 కేసులు పరిష్కరించడం జరిగిందని న్యాయమూర్తి తెలిపారు. అదాలత్ ద్వారా ఇరు వర్గాలకు రాజీ మార్గంలో కేసులు త్వరితగతిన పరిష్కరించబడి ఆయా సమస్యలకు వెంటనే పరిష్కారం దొరుకుతుందని న్యాయమూర్తి పేర్కొన్నారు. న్యాయం కోసం లోక్ ఆథాలత్ ద్వారా తమ అర్జీలను సమర్పించుకోవచ్చునని కక్షిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సివిల్ జడ్జి టి వెంకటేశ్వర్లు, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి బి రూప శ్రీ, అదాలత్ సభ్యులు, న్యాయవాదులు హరికుమార్, ఎం శివరాం ప్రసాద్ లు పాల్గొన్నారు. వారితోపాటు బిఎస్ఎన్ఎల్, బ్యాంకు మేనేజర్లు, కక్షిదారులు, న్యాయవాదులు, కోర్టు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో 'కొతరపు'కు గాయాలు

విశాలాంధ్ర - చీరాల రూరల్ : తెలుగు దేశం పార్టీ నాయకులు, తెదేపా రాష్ట్ర కార్యదర్శి కొతరపు జనార్ధన్‌రావుకు ఎన్ హెచ్ 216 రోడ్డుపై జరిగిన ప్రమాదంలో తీవ్ర గాయాల య్యాయి. అందిన సమాచారం మేరకు ఒంగోలు నుండి చీరాల ద్విచక్ర వాహనం పై వస్తున్న క్రమంలో గేదెల గుంపు దాటుతుండగా ఒక గేదె కొమ్ముతో కుమ్మడంతో గాయాలయ్యాయి. వెంటనే చీరాల ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా మెరుగైన వైద్యం కోసం విజయవాడ తరలించారు.

దగ్గుబాడు నీటిసంఘం చైర్మన్ ఎన్నిక

విశాలాంధ్ర - కారంచేడు : మండలంలోని దగ్గుబాడు గ్రామంలో శనివారం నీటిసంఘ ఎన్నికలు జరిగాయి. ఈ ఎన్నికల్లో పఠాన్ మహబూబ్ ఖాన్ చైర్మన్‌గా, నాదెండ్ల శ్రీనివాసరావు వైస్ చైర్మన్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీ నాయకులు ఖాసీం గ్రామ టీడీపీ నాయకులు, ప్రజలు ఎన్నికైన చైర్మన్, వైస్ చైర్మన్‌లకు శుభాకాంక్షలు తెలిపారు. రైతుల అభ్యున్నతికి కృషి చేస్తామని వారు తెలిపారు.

ఘనంగా చెన్నయ్యస్వామికి తిరుమంజనం

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలోని చింతపల్లిపాడు గ్రామంలో వెలసియున్న శ్రీ చెన్నకేశవ స్వామి వారికి శ్రీ క్రోధి నామ సంవత్సర ధనుర్మాస ప్రారంభ స్నాపన తిరుమంజన కార్యక్రమం భక్తులు ఘనంగా నిర్వహించారు. ఆలయ అర్చకులు నారాయణం శ్రీనివాసాచార్యులు క్రతు నిర్వహణలో యాగ్నీకులు శ్రీ నారాయణ వెంకట సందీప్ దీక్షిత్. సంపత్ కుమార్ దీవి మురళీకృష్ణ అనిల్ కుమార్ బృందం ఆగమోక్తంగా క్రతువు నిర్వహించి శాంతి హోమ పూర్ణాహుతి చేశారు. అనంతరం భక్తులకు తీర్థ ప్రసాద పంపిణీ చేశారు. భక్తులు పాల్గొని స్వామివారి పూజా కార్యక్రమం తిలకించారు.

పంట బీమా నమోదు చేసుకోవాలి

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని రైతులందరూ ఈ నెల ఆఖరు వరకు బీమా చేయించుకోవాలని వ్యవసాయశాఖ అధికారి పి శ్రీనివాసరావు తెలిపారు. బీమాతో ప్రభుత్వ సాయం అందుతుందన్నారు.

అద్దంకి సాగునీటి సంఘం అధ్యక్షునిగా బండ్లమూడి స్వాములు ఏకగ్రీవ ఎన్నిక

విశాలాంధ్ర - అద్దంకి : అద్దంకి సాగునీటి సంఘం అధ్యక్షునిగా బండ్లమూడి స్వాములు ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు పోలింగ్ అధికారి సునీల్ తెలిపారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఏర్పాటుచేసిన పోలింగ్ కేంద్రాలలో అద్దంకి 1 సాగునీటి సంఘానికి 12 డైరెక్టర్ల స్థానాలకు గాను 12 మంది సభ్యులు నామినేషన్లు దాఖలు చేయడంతో 12 మంది ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి ప్రకటించారు. అనంతరం ఎన్ఎస్పి కార్యాలయం వద్ద జరిగిన అధ్యక్ష , ఉపాధ్యక్షుల ఎన్నికలకు సంబంధించి సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా బండ్లమూడి స్వాములును, ఉపాధ్యక్షులుగా వడిగేనేని చింపిరయ్యను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్ష ,ఉపాధ్యక్షులకు నియామక పత్రాలను పోలింగ్ అధికారి సునీల్ అందజేశారు. సాగునీటి సంఘాల ఎన్నికలు ప్రశాంతంగా జరిగాయి.

సాగునీటి సంఘాలకు చైర్మన్లు ఎంపిక

విశాలాంధ్ర - కొరిశపాడు : మండలంలోని రావినూతల కొరిశపాడు గ్రామాలలోని రైతులకు శనివారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ నందు సాగు నేటి సంఘం చైర్మన్లను అధికారులు ఎన్నిక కాబడిన వారి పేర్లను ప్రకటించారు. రావినూతల గ్రామ సాగునీటి యాజమాన్య సంఘం చైర్మన్ ఆంజనేయులు వైస్ చైర్మన్ కొట్టె అశోక్ బొద్దువాని పాలెం గ్రామ పూసల శ్రీనివాసరావు వైస్ చైర్మన్ గా పల్లపోతుల శ్రీనివాసరావు రైతులందరూ కలిసి ఏకగ్రీవంగా అధికారుల సమక్షంలో ఎన్నుకోవడం జరిగింది. ఈ కార్యక్రమానికి తహసిల్దార్ జి వి సుబ్బారెడ్డి విద్యాశాఖ అధికారి పున్నయ్య తదితర అధికారులు రైతులు పాల్గొన్నారు.

హైందవ శంఖారావం ఆహ్వాన పత్రిక అందజేత

విశాలాంధ్ర - రేపల్లె : హిందూ దేవాలయాలకు స్వయంప్రతిపత్తి, రక్షణ సమాజ సంరక్షణ కోసం జనవరి 5న. లైలా గ్రీన్ మెడోస్, కేసరపల్లి, గన్నవరం విమానాశ్రయం వద్ద విజయవాడ లో జరుగుతున్న హైందవ శంఖారావం ఆహ్వాన పత్రికను రాష్ట్ర రెవిన్యూ మంత్రి సత్య ప్రసాద్ సోదరుడు టిడిపి నాయకులుఅనగాని శివప్రసాద్‌కు రేపల్లె ప్రాంత హైందవ శంఖారావం కమిటీ సభ్యులు అందజేశారు.

పూనూరు నీటి సంఘం అధ్యక్షునిగా ప్రభాకర్‌రావు

విశాలాంధ్ర - యద్దనపూడి : మండలంలో పూనూరు గ్రామం నీట సంఘం అధ్యక్షునిగా గన్నమనేని ప్రభాకర్‌రావు, ఉపాధ్యక్షుడిగా చందనాల వెంకటేశ్వర్లు ఏకగ్రీవంగా ఎన్నికైయ్యారు. ఈ నీటి సంఘం కింద మొత్తం 12 టీసీలు ఉండగా అన్ని ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి తహసీల్దార్ రవికుమార్ తెలిపారు. సభ్యులుగా పావులూరి రామారావు, దేవరపల్లి వీరయ్య,చాపల ఏడుకొండలు, గోరంట్ల వెంకటేశ్వర్లు, చాపల శ్రీనివాస రావు, దొడ్డ చౌదరి, గుడిపాటి సాంబశివరెడ్డి, బత్తుల నాగేశ్వరరావు, కంభంపాటి శివ బాబు, గార్లపాటి ఈశ్వరమ్మ , ఎన్నికైనారు. పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ఆదేశాల మేరకు నీటి సంఘ ఎన్నికలు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు . ఎన్నికైన వారికిటీడీపీ నాయకులు, ప్రజలు అభినందనలు తెలిపారు.

సాగునీటి సంఘాల ఎన్నికలు పరిశీలించిన తహసీల్దార్

విశాలాంధ్ర - రేపల్లె : సాగునీటి సంఘాలకు జరుగు తున్న ఎన్నికలకు సంబంధించి రేపల్లె మండలంలో పేటేరు, బేతపూడి, బొబ్బర్లంక, పి రాట్లంక, లంకెవానిదిబ్బ, వడ్డీవారిపాలెం, సింగుపాలెం, నల్లూరుపాలెం పోలింగ్ కేంద్రాలను రేపల్లె మండల తహసీల్దార్ మోర్ల శ్రీనివాసరావు పరిశీలించారు. ఆయన వెంట మండల ఆర్ఐ పెదలంక రాంబాబు, డిప్యూటీ తహసీల్దార్ నిరంజన్, వీఆర్వోలు పాల్గొన్నారు.

రేపల్లె ఆర్టీసీ డిపోను సందర్శించిన ఆర్టీసీ హౌస్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పలరాజు

విశాలాంధ్ర - రేపల్లె : రేపల్లె ఆర్టీసీ డిపోను ఆర్టీసీ విజయవాడ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ అప్పలరాజు వారు శనివారం సాయంత్రం సందర్శించారు. వీరితో పాటు ఎం. రవికాంత్. డిపిటిఓ గుంటూరు డిపో ఈ సందర్భంగా కార్మికుల ఉద్దేశించి సమయపాలన దిశానిర్దేశం చేశారు. దూరప్రాంతం వెళ్ళు బస్సులు తప్పనిసరిగా సమయపాలన పాటించాలని తెలిపారు. సమయపాలన మాసోత్సవాలు ఒక నెల కాదని, నిరంతర ప్రక్రియ అని అన్ని సర్వీసులు సమయపాలన పాటించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా ట్రాఫిక్ గ్యారేజ్ సిబ్బంది డిపో మేనేజర్ ఏ. రాజశేఖర్, ఎస్‌డి బాజీ సిస్టం సూపర్వైజర్ రేపల్లె డిపో ఏ.సమత రాణి, ఏఎంఎఫ్ అన్ని యూనియన్ అసోసియేషన్ నాయకులు, ఉద్యోగులు సిబ్బంది పాల్గొన్నారు.

నీటి వినియోగదారుల సంఘం ఎన్నిక

విశాలాంధ్ర - బాపట్ల : నీటి వినియోగదారుల సంఘం అధ్యక్షులుగా నందిరాజుతోటకు చెందిన మద్దిబోయిన సోమరాజు, ఉపాధ్యక్షులుగా పిన్ని బోయినవారిపాలెంకు చెందిన తుళ్లూరి భవాని శంకర్‌లు ఎన్నికైయ్యారు. ఎన్నికల అధికారి ఎన్. ఏసయ్య చేతులు మీదుగా ధృవీపత్రాలు అందుకున్నారు. తిరుమలరెడ్డి, అధ్యక్షులు, ఉపాధ్యక్షులను అభినందించారు.

నీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర - పిట్టలవానిపాలెం : మండలంలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి. చందోలు - 1 (298) సాగు నీటి సంఘం అధ్యక్షులుగా జాలాది వెంకట అశోక్, ఉపాధ్యక్షులుగా కొనికి నాగేశ్వరరావు, చందోలు - 2 (311) సాగునీటి సంఘం అధ్యక్షులుగా ఎండీ ఇస్మాయిల్, ఉపాధ్యక్షులుగా చిరసాని వినయ్ కుమార్ రెడ్డి, ఖాజీపాలెం (299) సాగునీటి సంఘం అధ్యక్షు లుగా రుద్రరాజు సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా మన్నెం వెంకటేశ్వర్లు, అల్లూరు (301) సాగునీటి సంఘం అధ్యక్షులుగా బేతాళం అచ్యుత రామరాజు, ఉపాధ్యక్షులుగా పులుగు కృష్ణారెడ్డి లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.అనంతరం వీరికి ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సాగు నీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులను టీడీపీ మండల అధ్యక్షులు అఫ్జల్, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

335 నీటి సంఘం అధ్యక్షులుగా రాజశేఖర్

విశాలాంధ్ర - కర్లపాలెం : 335 నెంబర్ నీటి సంఘం అధ్యక్షులుగా టిడిపి సీనియర్ నాయకులు దొప్పలపూడి రాజశేఖర్ ఏకీగ్రవంగా ఎన్నికైయ్యారు. టిడిపి పార్టీకి నమ్మిన నాయకుడిగా ఉంటూ పార్టీ అభివృద్ధి కోసం అహర్నిశలు కష్టపడి పార్టీని ముందు కు నడపుతున్నారు. రైతుల సంక్షేమం కోసం నీటి సంఘం అధ్యక్షులుగా రంగంలోకి దిగి ఏకగ్రీవంగా ఎన్నికైన రాజశేఖర్ అభినందనలు తెలిపారు.

338నీటి సంఘం అధ్యక్షులుగా శ్రీనివాసరావు

విశాలాంధ్ర - కర్లపాలెం : 338 నెంబర్ నీటి సంఘం అధ్యక్షులుగా తుమ్మలపల్లికి చెందిన మల్లారపు శ్రీనివాసరావు ఎన్నికైయ్యారు. మండలంలో సౌమ్యుడిగా శ్రీనివాసరావుకు పేరుంది. రైతుల కోసం తన వంతుగా కృషి చేస్తారని రైతులు ఆశిస్తూ అభినందనలు తెలిపారు.

మాలల మహాగర్జన సభను విజయవంతం చేయాలి

విశాలాంధ్ర-మంగళగిరి : గుంటూరు నల్లపాడులో ఈ నెల 15న సాయం త్రం 4 గంటలకు జరిగే మాలల మహా గర్జన సభను విజయవంతం చేయాలని అఖిల భారత మాలల సంఘాల జేఏసీ చైర్మన్ ఉప్పలేటి దేవిప్రసాద్, వైస్ చైర్మన్ గుర్రం రామారావు సంయుక్తంగా పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం మంగళగిరిలోని ప్రెస్ క్లబ్‌లో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో దేవిప్రసాద్ మాట్లాడుతూ రాజ్యాంగ విరుద్ధంగా జరిగే ఎస్సీ రిజర్వేషన్ వర్గీకరణ నిలుపుదల చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణతో అనేక సమస్యలు వస్తాయని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు దీనిని ఆలోచించి ఒక నిర్ణయం తీసుకోవాలని ఆయన కోరారు. ముందుగా కుల గణన చేసిన తర్వాత జనాభా ఉపాధి ఉద్యోగ అవకాశాలు పరిశీలించి వర్గీకరణ చేయాల్సి వస్తే అప్పుడు తగిన నిర్ణయం తీసుకోవాలని కోరారు. జేఏసీ వైస్ చైర్మన్ గుర్రం రామారావు మాట్లాడుతూ ప్రభుత్వాలు కులాలను విడగొట్టి రాజకీయ లబ్ధి కోసమే ఈ వర్గీకరణ చేస్తుందని విమర్శించారు. కూటమి ప్రభుత్వానికి మాలలు మద్ద తు ఇవ్వటంతో అధికారంలోకి వచ్చింద న్నారు. ఇది ఇలా ఉండగా ఎస్సీ వర్గీకరణ అనంతరమే డీఎస్సీ ప్రకటిస్తాం అనటం సరికాదని వెంట నే డీఎస్సీకి అనుమతి ఇవ్వాలని మంత్రి నారా లోకేష్‌కు విజ్ఞప్తి చేశారు. జేఏసీ రాష్ట్ర కన్వీనర్ అశోక్ కుమార్ నాగేశ్వర రావు మేరుగ, జేఏసీ కన్వీనర్ టి.దుర్గాప్రసాద్ పాల్గొన్నారు.

ఆర్టీసీ డిపోలో అవగాహన సదస్సు

విశాలాంధ్ర-తెనాలి : ఆర్‌టిసి డిపోను జిల్లా ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ఎ.అప్పలరాజు శనివారం తెనాలి సందర్శించి అవగాహన సదస్సు నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ దూరప్రాం తాలకు వెళ్లే బస్సులు తప్పనిసరిగా సమయపాలన పాటిం చాలన్నారు. మధ్యలో ఉండే పికప్ పాయింట్లలో ఆపుకొని వెళ్లటకు అవకాశం ఉంటుందని, తద్వారా ఆ రూట్‌లో పాసింజర్లను ఎక్కువమందిని ఎక్కించుకోవచ్చని తెలిపారు. సమయపాలన మాసోత్సవాలు ఒక నెల కాదని, అది నిరం తర ప్రక్రియని తెలిపారు. అన్ని సర్వీసులు సమయపాలన పాటించాలని అది మన కర్తవ్యంగా భావించాలన్నారు. ఈ సందర్భంగా ఆర్‌టిసికి అత్యధిక ఆదాయం సమకూర్చిన ముగ్గురు కండక్టర్లకు ప్రశంసా పత్రాలు, నగదు బహుమ తులను అందజేశారు. గ్యారేజి నుండి ఎపి మెకానిక్ వి.జోషిబాబు అన్‌కాల్ డ్రైవర్ అత్యధిక (కెయంపిఎల్) తీసుకువచ్చిన కె.యస్.కృష్ణలను అభినందించి ప్రశంసా పత్రం, పారితోషకం అందజేశారు.

గుంటూరు డిపిటిఒ యం.రవికాంత్ విచ్చేసి కొన్ని సూచనలు చేశారు. కార్యక్రమంలో ట్రాఫిక్, గ్యారేజ్ సిబ్బంది, డిపో మేనేజర్ ఎ.రాజశేఖర్, అసిస్టెంట్ మేనేజర్ ఐ.జయప్రసాదరావు, అభిరాంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

పవన్ సీఎం కావాలని పాదయాత్ర

విశాలాంధ్ర-పెదనందిపాడు : బాపట్ల జిల్లా ఇంకొల్లు మండలం వంకాయలపాడు గ్రామానికి చెందిన వంకాయలపాటి రవివర్మ పవన్ కళ్యాణ్ సీఎం కావాలని విజయవాడ కనకదుర్గమ్మ దర్శనార్థం పాదయాత్ర చేస్తూ శనివారం పెదనందిపాడు చేరుకున్నారు. ఈ సందర్భంగా రవివర్మ మాట్లాడుతూ 2024 సార్వత్రిక ఎన్నికల్లో పోటీ చేసిన అన్ని స్థానాల్లో విజయం సాధించిన జనసేన పార్టీ 2029 ఎన్నికలలో పవన్ కళ్యాణ్ సీఎం కావడానికి దోహదపడుతుందని ఆశాభావంతో ఈ పాదయాత్ర చేస్తున్నానని తెలిపారు. పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం కావడానికి సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు రవివర్మ కృతజ్ఞతలు తెలియజేశారు.

సిమెంట్ కర్మాగారంలో ఉద్యోగి హఠాన్మరణం

విశాలాంధ్ర-దాచేపల్లి : గామాలపాడు సిమెంటు పరిశ్రమలో ఒక ఉద్యోగి శనివారం మృతి చెందారు. పోలీసుల వివరాలిలా ఉన్నాయి. ఛత్తీస్‌ఘడ్‌కు చెందిన నిరంజన్(39) రాడ్ బెండింగ్ కార్మికునిగా చేస్తున్నాడు. అయితే విధి నిర్వహణలో ఉన్న ఆయన హఠాత్తుగా మృతి చెందారు. దాంతో పోలీసులు ఘటనా స్థలాన్ని సందర్శించి పరిశీలించారు. పంచనామా నిమిత్తం మృతదేహాన్ని గురజాల ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. ఈ ఘటనపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై సౌందర్ రాజన్ తెలిపారు.

అల్లు అర్జున్‌కు మరో న్యాయమా..?

విశాలాంధ్ర-గుంటూరు వైద్యం : గతంలో అనేక మంది హీరోల కోసం ఎగబడిన అమాయక అభిమానులు మరణించిన సంఘటనల్లో ఏ హీరో పైన పోలీసులు కేసులు పెట్టిన దాఖలాలు లేవని రాజకీయ విశ్లేషకులు, రాష్ట్రీయ ప్రజా కాంగ్రెస్ పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు మేడా శ్రీనివాస్ శనివారం ఒక ప్రకటనలో అన్నారు. కానీ నేడు అల్లు అర్జున్ విషయంలో తెర వెనుక నుండి చక్రం తిప్పుతున్నది ఎవరు ? వ్యూహకర్తగా పేరు గాంచిన అల్లు అరవింద్‌కు తెలియదా ?అని ప్రశ్నించారు. అల్లు అర్జున్‌కు శత్రువులు కోటలోనా ? లేక పేటలోనా ? అనే అనుమానాలు అల్లు అభిమానులను వెంటాడుతున్నాయన్నారు. న్యాయపరమైన అంశాలను పూర్తిగా పరిశీలించిన తదుపరి అల్లు అర్జున్‌పై సీఎం రేవంత్ రెడ్డి సర్కార్ కేసు పెట్టిందా అనే అనుమానాలు రేకెత్తుతున్నాయని, అల్లు అర్జున్‌పై నమోదైన క్రిమినల్ కేసులో ఎవరికి మేలు జరుగుతుంది. ఎవరి అక్కసు సంతృప్తి చెందుతుంది అనేది ఎవరికీ అంతుపట్టని ప్రశ్న అన్నారు. నేటి సినిమా హీరోలకు రాజకీయ గ్రహణాలు వెంటాడుతున్నాయా మో సందేహాన్ని వెలుబుచ్చారు.

పోతినేని జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- మంగళగిరి: చినకాకాని లోని ఫైన్ అనాధాశ్రమంలో గుం టూరు పార్లమెంట్ టీడీపీ ప్రధాన కార్యదర్శి పోతినేని శ్రీనివాసరావు జన్మది నోత్సవ వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా బాలబాలికల సమక్షంలో భారీ కేక్ కట్ చేశారు. అనంతరం అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. మంగళగిరి నియోజకవర్గ టీడీపీ వాణిజ్య విభాగ ప్రధాన కార్యదర్శి రాయపాటి విజయకుమార్, వెస్పా షోరూం అధినేత వాసిరెడ్డి సురేష్, మల్లూరి మహేష్, రాజు, నందనం విజయ్ కుమార్, ఎస్.మహిమ, జి.రమణ, పి.మణికంఠ పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకు న్యాయం చేస్తా

దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి గొట్టిపాటి లక్ష్మి

విశాలాంధ్ర-తాళ్లూరు : పార్టీ అభ్యున్నతికి కృషి చేసే ప్రతి కార్యకర్తకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకుంటామని దర్శి టిడిపి నియోజక వర్గ ఇన్చార్జి డాక్టర్ గొట్టి పాటి లక్ష్మి, కడియాల లలిత్ సాగర్ అన్నారు. స్థానిక ఎన్టీఆర్ భవన్లో శనివారం టిడిపి నాయకులతో సమావేశమై నీటి సంఘాల ఎన్నిక పరిస్థితిపై, నామినేషన్ విధానంపై నాయ కులతో చర్చించారు. మండల పార్టీ అధ్యక్షుడు బొమ్మిరెడ్డి ఓబులు రెడ్డి, ఎంపీపీ తాటికొండ శ్రీనివాస రావు, మాజీ అధ్యక్షుడు షేక్ పెద కాలేషా వలి (బడే), మానం రమేష్, ఐడమకంటి శ్రీనివాస రెడ్డి, వేణుబాబు, గొంది రమణా రెడ్డి (సమర), రామయ్య, సోము శ్రీను, వెంకట రావు దాసు, సుబ్బారావు, ప్రకాశ్, హనుమా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మాలధారణ స్వాములకు బిక్షవసతి అభినందనీయం

విశాలాంధ్ర-సీఎస్‌పురం : మండల కేంద్రమైన సిఎస్ పురంలో పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప,శివ, గోవిందా, ఆంజనేయ, భవానీ మాలధారణ దీక్షాస్వా ములకు శనివారం మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన తీకెనంగురుస్వామి ఆళ్వారమ్మ కుటుంబ సభ్యులు బిక్షవసతి ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిక్షదాతలను స్వాములు పీఠం శేషవ స్త్రంతో సత్కరించి బిక్షదాతలు సుఖీభవ అని అభి నందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు వురు మాలధారణ స్వాములు, స్థానికులు పాల్గొన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

విశాలాంధ్ర-చీమకుర్తి : 15వ తేదీ 33 /11 కె.వి.ఆర్.యల్.పురం సబ్ స్టేషన్ సబ్ స్టేషన్ నందు బై మెయింటినెన్స్ వర్క్ జరుగుతుందన్నారు. కావున ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఆర్.ఎల్.పురం సబ్‌స్టేషన్ పరిధిలోని ఇండస్ట్రి యల్‌కు, బూదవాడ,ఆర్.యల్.పురం పరిశ్రమలకు విద్యుత్ అంతరాయం కలదు. ఆర్.యల్.పురం, కంభంపాడు, రామతీర్థం గ్రామాలకు విద్యుత్ అంత రాయం కలుగును కావున వినియోగదారులు గమ నించి సహకరించాలని మోహన్‌రావు కోరారు.

వైభవంగా జ్యోతి ప్రజ్వలన

విశాలాంధ్ర - వినుకొండ : స్థానిక ఏనుగుపాలెం రోడ్డు లోని మిర్చి యార్డు పక్క న అన్నదాన ప్రభువైన శ్రీశ్రీశ్రీ కాశీనాయన 29వ ఆరాధన మహోత్సవం సందర్భంగా శనివారం వినుకొండ ఆశ్రమంలో మార్గశిర శుద్ధ చతుర్దశి పౌర్ణమి గడియాలలో జ్యోతి ప్రజ్వలన కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. అలాగే ఆశ్రమంలో కాశీనాయనకు ప్రత్యేక పూజలు, మహిళా భక్తులతో సత్సంగం పారాయణం భజన ఆవరణలో నిత్య అన్నదానంలో 24 గంటలపాటు 108 వంటకా లతో వేల మందికి అన్నసంతర్పణ నిర్వహించారు. రాత్రికి బ్రహ్మంగారి పూర్తి నాటకం ప్రదర్శించారు. ఈ కార్యక్రమాలన్నీ పూర్తిగా భక్తుల విరాళాలతో నిర్వహిస్తారని నిర్వాహకులు తెలిపారు.

గ్రామ అభివృద్ధికి సహకరించండి

విశాలాంధ్ర-ముండ్లమూరు : ముండ్లమూరు గ్రామ అభివృద్ధికి సహకరించాలని కోరుతూ ముండ్లమూరు టిడిపి కూటమి నాయకులు శనివారం ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో భాగంగా సిమెంట్ రోడ్ల నిర్మాణం, వాటర్ ప్లాంట్ ఏర్పాటుకు సహాయ సహకారాలు అందించా లంటూ కోరారు. దీంతో సానుకూలంగా స్పందించిన ఎంపీ మాగుంట శ్రీనివాసులు రెడ్డి వీలైనంత త్వరగా నిధులు మంజూరు చేయటం జరుగుతుందని అన్నారు. ఈ సందర్భంగా ఎంపీ మాగుంట శ్రీనివాసుల రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు.

ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు బేతపూడి రామారావు, బొల్లెపల్లి ఆదినారాయణ, రాగి పిండి నాగేశ్వరరెడ్డి(మాజీ సైనికుడు) తదితరులు పాల్గొన్నారు.

చారిత్రాత్మక కట్టడాలపై విద్యార్థులకు అవగాహన

విశాలాంధ్ర-ముండ్లమూరు : రాష్ట్రంలో ప్రాముఖ చారిత్రాత్మక కట్టడాల పట్ల విద్యార్థిని విద్యార్థులకు అవగాహన పెంచుకోవాలని ఉపాధ్యాయులు వెంకటేశ్వరరెడ్డి, పూర్ణచంద్ర రావు, వెంకటేశ్వర్లు, శివ నాగేశ్వరి, శ్రీదేవిలు అన్నారు. మండలములోని ఆదర్శ పాఠశాల కు చెందిన విద్యార్థిని విద్యార్థులు శనివారం రాష్ట్ర రాజధాని, అమరావతిలోని బుద్ధుని విగ్రహం, కృష్ణా నది ఒడ్డున వెలసిన అమరేశ్వర ఆలయం, కొండవీటి గుహలు, కోటప్పకొండ దేవాలయం, రాష్ట్ర హైకోర్టు, రాష్ట్ర అసెంబ్లీ హాలు, రాష్ట్ర సచివాలయం, పరిపాలన గురించి విద్యార్థులకు వివరించారు అమరావతిలో గల మ్యూజియంలో గల పురాతన వస్తువులను విద్యార్థులు చూసి వాటి గురించి తెలుసుకున్నారు.

కనకదుర్గ భవానీ అమ్మవారి కలశ పూజ

విశాలాంధ్ర-చీమకుర్తి : గంగా పర్వత వర్ధిని సమేత సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానం నందు వెలిసిన శ్రీ కనకదుర్గ భవాని అమ్మవారి 34 నగర ఉత్సవంలో 516 కలశా లతో చీమకుర్తి గాంధీనగర్ శ్రీ కోదండరామ స్వామి దేవస్థానం నుండి ఊరేగింపుగా సాక్షి రామలింగేశ్వర స్వామి దేవస్థానం వరకు కనకదుర్గ భవానికి అభిషేకము, కుంకుమార్చన, నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా సర్వ దీక్ష స్వాములకు అమ్మవారి భక్తులకు దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి మరియు జిల్లా పరిషత్ చైర్ పర్సన్ బూచేపల్లి వెంకా యమ్మ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భవాని గురుస్వామి సూది వెంకటరావు,మొగిలి శెట్టి వెంకటేశ్వర్లు, శేషారెడ్డి, భీమన రమణయ్య,గోరంట రామలింగయ్య, తుమ్మల సుబ్బారావు, గోసి శ్రీనివాసరావు, మరియు భవాని స్వాములు,అయ్యప్ప స్వాములు తదితరులు పాల్గొన్నారు.

పాలకవీడు సర్కార్ పెద్ద చెరువు అధ్యక్షులుగా భూపతి చిన్న సురబయ్య

విశాలాంధ్ర-రాచర్ల : మండలంలోని పాలకవీడు గ్రామంలో నేడు జరిగిన నీటి సంఘాల సర్కార్ పెద్ద చెరువు ఎన్నికల్లో అధ్యక్షులుగా భూపతి చిన్న సురబయ్య ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని దీనికి సహ కారం అందించిన గ్రామ టీడీపీ నాయకుడు నల్లబోతుల శీనుకు పార్టీ నాయకులు అభి నందనలు తెలిపారు. ఉపాధ్యక్షులుగా పోలె బోయిన రాజులయ్య సభ్యులుగా దూదేకుల నడిపి కాశయ్య ఎస్.కె పెద్ద కాసిం పీరా పాలకీటి సుబ్బయ్య పెద్దిరాజులు ఎన్నిక య్యారు. రాజశేఖర్ గౌడ్ కుందేటి ఆశీర్వాదం ఎస్కే రహమత్ భాష పాల్గొన్నారు.

ఘనంగా ధూళిపాళ్ళ జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర- గుంటూరు సిటీ: పొన్నూరు శాసన సభ్యులు, సంగం డెయిరీ చైర్మన్ ధూళి పాళ్ళ నరేంద్ర కుమార్ జన్మదిన వేడుకలు జిల్లా పార్టీ కార్యాలయంలో శని వారం ఘనంగా జరిగాయి. టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు దాసరి రాజామాష్టారు, మద్దిరాల ఇమ్మా నుయేల్ తదితరులు హాజరై కేక్ కట్ చేసారు. వారు మాట్లాడుతూ ధూళిపాళ్ళ నరేంద్ర ప్రజాసమస్యల పరిష్కారమే ధ్యేయంగా పనిచేశారన్నారు. భవిష్య త్తులో మరిన్ని ఉన్నత పదవులు అధిరోహించా లని ఆకాంక్షిం చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర లిడ్ క్యాప్ చైర్మన్ పిల్లి మాణిక్యరావు, టీడీపీ నాయకులు మానుకొండ శివప్ర సాద్, కసుకుర్తి హనుమంతరావు, వడ్రాణం హరిబాబు, కంచర్ల శివరామయ్య తదితరులు పాల్గొన్నారు.

గుంటయ్యస్వామి గుడి ప్రారంభోత్సవం

విశాలాంధ్ర-వెలిగండ్ల : మండలంలోని రాళ్లపల్లి గ్రామంలో నూతనంగా నిర్మించిన గుంటేయ్య స్వామి గుడి ప్రారంభోత్సవంలో కనిగిరి వైసీపీ ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల జడ్పీటీసీ గుంటక తిరుపతిరెడ్డి, మాజీ జెడ్పిటిసి రామన తిరుపతిరెడ్డి,మండల కన్వీనర్ గజ్జెల వెంకటరెడ్డి, ఎస్సీ సెల్ నాయకులు కటికల వెంకటరత్నం, సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు, ఎర్రబోయిన నాగూరు యాదవ్,కాకర్ల వెంకటేశ్వర్లు,నారాయణ రెడ్డి, ముక్కు వెంకటేశ్వర రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని కూటగుండ్ల గ్రామానికి చెందిన దేవిరెడ్డి శేషి రెడ్డి ప్రముఖ పారిశ్రామికవేత్త మరియు శ్రీనివాస్ రెడ్డి ద్వారా హనుమంతునిపాడు మండల కేంద్రంలోని జడ్పీహెచ్ హైస్కూల్ నందు 70 మంది పదో తరగతి విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు,విద్యార్థులు, గ్రామ పెద్దలు మాట్లాడుతూ ఇలాంటి సహాయ సహకారాలు మరెన్నో చేయాలన్నారు. ఆనంతరం శాలువాతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బీవీ సుబ్బారావు,హెచ్ఎంపాడు మండల టీడీపీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి,తాతిరెడ్డి పిచ్చిరెడ్డి,పాఠశాల ఉపాధ్యాయుని ఉపాధ్యా యులు నాన్ టీచింగ్ సిబ్బంది గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తులు పంపిణీ

విశాలాంధ్ర-హనుమంతునిపాడు : మండల పరిధిలోని వేములపాడు గ్రామంలో శుక్రవారం కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సహాయ సహకారాలు ద్వారా మరియు మండల అధ్యక్షులు సాని కొమ్ము తిరుపతిరెడ్డి, సర్పంచ్ మల్లెల తిరుపతయ్య, ఆధ్వర్యంలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల జనరల్ మరియు మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల డిపిఈపీ నందు చదువుతున్న 66 మంది విద్యార్థులకు ఆ గ్రామ టీడీపీ నాయకులు చెక్కా హనుమంతరావు తన సొంత నిధులతో విద్యార్థులకు దుస్తులు,పెన్సిల్లు,బిస్కెట్ ప్యాకెట్స్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు ముక్కు వెంకటేశ్వర్లరెడ్డి,కొడిదల వెంకటేశ్వర్లు,గాయం కాసులు, కోతుల సుబ్బారావు,గుంటకల చెన్నయ్య,గుంటకల వెంకటేశ్వర్లు,కొదమల యేసయ్య, టీడీపీ నాయకులు, కార్యకర్తలు,అభిమానులు పాల్గొన్నారు.

వైసీపీ నేత రమణారెడ్డి అరెస్టు

విశాలాంధ్ర-కొమరోలు : మండలంలోని తాటిచెర్ల గ్రామంలోని తాగునీటి సంఘం ఎన్నికల్లో పాల్గొననున్న వైసీపీ సానుభూతిపరులను పోలీసులు శనివారం తెల్లవారుజామున అరెస్టు చేశారు. తాటిచెర్ల గ్రామానికి తెల్లవారుజామున 3 గంటల సమయంలో పోలీసులు చేరుకొని ఐదు మంది వ్యక్తులను అరెస్టు చేసి పోలీస్ స్టేషన్‌కు తరలించారు. విషయం తెలుసుకున్న గిద్దలూరు నియోజకవర్గ వైసిపి నేత కామూరి రమణారెడ్డి తెల్లవారుజామున 4 గంటల సమయంలో పోలీస్ స్టేషన్‌కు చేరుకొని ఎస్సై వెంకటేశ్వర్లు నాయక్ తో చర్చించారు. అప్పటినుండి మూడు గంటలుగా కామూరి రమణారెడ్డి, వైసీపీ నేతలు పోలీస్ స్టేషన్ వద్దనే వేచి ఉన్నారు.

పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన ఆర్డీవో

విశాలాంధ్ర - చీరాల రూరల్ : నీటి సంఘాల ఎన్నికల దృష్ట్యా చీరాల మండలం లోని గవినివారి పాలెం ఉన్నత పాఠశాల, పట్టణంలో కె జి ఎం ఉన్నత పాఠశాల, ఈపురుపాలెం లోని బాలుర, బాలికల ఉన్నత పాఠశాలలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశారు. పోలింగ్ కేంద్రాలను చీరాల రెవిన్యూ డివిజనల్ అధికారి టి చంద్ర శేఖర్ నాయుడు పరిశీలించారు. అధికారులను ఎన్నికల నిర్వహణ ప్రక్రియ గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో చీరాల మండల తహశీల్దార్ కె గోపీకృష్ణ, రూరల్ సీఐ శేషగిరిరావు, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా సాగర హారతి

విశాలాంధ్ర - చీరాల రూరల్ : చీరాల మండలం వాడ రేవు పంచాయితీ పరిధిలోని సముద్ర తీరంలో సాగర హారతి కార్యక్రమాన్ని హిందూ చైతన్య వేదిక ఆధ్వర్యంలో వైభవంగా నిర్వహించారు. శైవ క్షేత్ర పీఠాధిపతి శివ స్వామి ఈ కార్యక్రమంలో పాల్గొని స్ఫటిక శివ లింగానికి పూజలు, అభిషేకాలు నిర్వహించారు. అనంతరం సామూహిక సాగర హారతి వైభవంగా నిర్వహించారు. శివస్వామి మాట్లాడుతూ జనవరి 5 వ తేదీ విజయవాడలో జరిగే హైందవ శంఖారావం సభకు హిందువులందరూ తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తాడివలస దేవరాజు, బండారు జ్వాలా నరసింహం, కారంచేటి నగేష్ కుమార్ శర్మ, కార్తిక్ శర్మ, శబరి, వేదశ్రీ, పిక్కి నారాయణ, కళ్యాణ్ శర్మ, బాలాజీ, శ్రీ మహాలక్ష్మీ మహిళా భజన బృందం సభ్యులు, మహిళలు, అధిక సంఖ్యలో హిందువులు పాల్గొన్నారు.

భక్తిశ్రద్ధలతో కావడి ఉత్సవం

విశాలాంధ్ర - చీరాల రూరల్ : స్థానిక నల్ల గాంధీ బొమ్మ కూడలి వద్ద ఉన్న శివాలయం లోని శ్రీ వల్లీ దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి కావడి ఉత్సవం వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయాన్ని, పరిసర ప్రాంతాలను విద్యుద్దీపాలతో సుందరంగా అలంకరించారు. స్వామి వారిని, దేవేరులను పుష్ప మాలికలు, ఆభరణాలతో అలంకరించారు. ప్రత్యేక పూజలను, శాంతి కళ్యాణాన్ని ఆలయ అర్చకస్వాములు దివాకర శర్మ భక్తి శ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, మహిళలు, భక్తులు, ప్రజలు పాల్గొన్నారు.

నీటి సంఘం అధ్యక్షులకు సుబ్బయ్య అభినందనలు



విశాలాంధ్ర - నిజాంపట్నం : నిజాంపట్నం - 1 (302) సాగు నీటి సంఘం అధ్యక్షులుగా నక్కల పోలీరాజు, ఉపాధ్యక్షులుగా షేక్ సర్దార్, నిజాంపట్నం - 2 (303) సాగు నీటి సంఘం అధ్యక్షులుగా బెల్లంకొండ సుబ్బారావు, ఉపాధ్యక్షులుగా కొండేపు మధుసూదనరావు, చిన మట్లపూడి అధ్యక్షులుగా షేక్ మునాఫ్, ఉపాధ్యక్షులుగా నర్రా వెంకటర మణయ్యలను శనివారం నిర్వహించిన సాగునీటి సంఘం ఎన్నికల్లో సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బ య్య ప్రత్యేకంగా సత్కరించి అభినందించారు. నర్రా నితిన్, గంగ రాజు, కన్నేటి శ్రీనివా సరావు, కొనికి వెంకట్రావు, దుబాయ్ శ్రీను, షేక్ తాజుద్దీన్‌లు సన్మానించారు.

ఆటో, ద్విచక్ర వాహనం ఢీ: వ్యక్తి మృతి

విశాలాంధ్ర-మార్కాపురం : విజయవాడ-ఒంగోలు జాతీయ రహదారిపై మార్కాపురం పరిధిలోని బోడపాడు అడ్డరోడ్డు వద్ద ఆటో, టూవీలర్ ఢీకొన్న సంఘటనలో టూ వీలర్పై ప్రయాణిస్తున్న వ్యక్తి మృతి చెందిన సంఘటన శనివారం సాయంత్రం జరిగినట్లు పట్టణ ఎస్సై సైదుబాబు తెలిపారు. పుల్లలచెరువు మండలం మల్లపాలెం గ్రామానికి చెందిన జి వెంకటేశ్వర్లు (35) తన టూవీలర్పై హైవేరోడ్డులో మార్కాపురం రైల్వేస్టేషన్ వైపు వెళ్తున్నాడు. బోడపాడు అడ్డరోడ్డు వద్దకు రాగానే రైల్వేస్టేషన్ వైపు నుంచి కర్రలు వేసుకుని వస్తున్న ఆటో ఢీకొనడంతో వెంకటేశ్వర్లు కిందపడిపోవడంతో గుండె తీవ్ర ఒత్తిడికి గురైంది. ఆటో కూడా బోల్తాపడింది. వెంటనే మార్కాపురం తీసుకునివచ్చి ప్రాథమిక చికిత్స అనంతరం నర్సరావుపేటకు తీసుకెళ్తుండగా త్రిపురాంతకం వెళ్లేసరికి మృతి చెందినట్లు తెలిపారు. మృతుడు భవానీ మాల వేసుకుని ఉన్నాడు. పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేస్తున్నారు.

సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం

విశాలాంధ్ర - నిజాంపట్నం : మండలంలోని నిజాంపట్నం జడ్పీహెచ్ఎస్, కూచినపూడి ఎస్సిఆర్ఆర్ హై స్కూల్, ప్రజ్ఞం జడ్పీహెచ్ఎస్, అడవులదీవి జడ్పీహెచ్ఎస్ లలో శనివారం నిర్వహించిన సాగునీటి సంఘం ఎన్నికలు ఏకగ్రీవం అయ్యాయి.నిజాంపట్నం - 1 నక్కల పోలిరాజు, నిజాంపట్నం - 2 బెల్లంకొండ సుబ్బారావు, కూచినపూడి - కొలసాని శ్రీనివాసరావు, ప్రజ్ఞం - రాగం వెంకట శివ కళ్యాణ్, అడవులదీవి - 1 కూచిపూడి మోహన్ రావు, అడవులదీవి - 2 రావి శ్రీనివాసరావు లను సభ్యులు ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం వీరికి ఎన్నికల అధికారులు నియామక పత్రాలను అందజేశారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన సాగు నీటి సంఘం అధ్యక్షులు, ఉపాధ్యక్షులను జడ్పీటీసీ సభ్యులు నర్రా సుబ్బయ్య, టీడీపీ మండల పార్టీ అధ్యక్షుడు ఓ.వెంకట్ యాదవ్, రేపల్లె నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు కొలసాని రాము, టీడీపీ నాయకులు, కార్యకర్తలు, పలువురు ప్రత్యేకంగా అభినందించారు.

దత్త జయంతి ఉత్సవాలు

విశాలాంధ్ర - బాపట్ల : శ్రీ శంకర విద్యాలయంలో శ్రీ దత్తాత్రేయ స్వామి వారి జయంతి ఉత్సవాలు భక్తులు భక్తిశ్రద్ధలతో జరిపారు. గోపూజ, మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, సహస్ర నామార్చన, మంత్రపుష్పం నిర్వహించారు.శనివారం మధ్యాహ్నం స్వామివారికి లక్ష బిల్వార్చన, అనంతరం 108వ వార్షికోత్సవ సభలో శ్రీ వెంకటేశ్వర వేద విశ్వవిద్యాలయం ఉపకులపతి రాణి సదాశివ మూర్తి ముఖ్యతిగా పాల్గొని సంస్కృత భాష ప్రాముఖ్యమును వివరించారు, వేద విద్యాభ్యాసం హోమంను చేయుట వలన కాలుష్య ప్రభావాన్ని నివారించవచ్చని తెలిపారు. మరొక అతిథిగా నిష్ఠల సుబ్రహ్మణ్య శాస్త్రి గురు శిష్యుల సంబంధంను విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు వేద విద్యలో రాణించిన వారికి సర్టిఫికెట్లు ప్రధానం చేశారు. అధ్యాపకులకు, విద్యార్థులకు వస్త్ర దానం జరిగింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ పులిపాక వెంకట కృష్ణయ్య, శంకర్ విద్యాలయ సంఘ సభ్యులు గోపాల కృష్ణమూర్తి, చలపతిరావు, భుజగేంద్ర మౌళి, బాబు నాగేంద్ర, బిజీ, సత్యప్రసాద్, శ్రీనివాస శర్మ, అధ్యాపకులు: అగ్నిహోత్ర అవధాని, గణేష్ శర్మ, అధ్యాపకులు, భక్తులు పాల్గొన్నారు.

వెలుగువారిపాలెంలో కొండ భూమిని పరిశీలించిన జేసీ

విశాలాంధ్ర-తాళ్లూరు : మండలంలోని వెలుగు వారి పాలెం కొండ భూములను జిల్లా జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ శనివారం పరిశీలించారు. మండలంలో హైవే నిర్మాణ పనుల నిమిత్తం మట్టి తర్వాకాల కోసం హైవే కాంట్రాక్టర్ తహసీల్దార్ కార్యాలయం నకు అనుమతుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్నారు. అయితే అనుమతులు మంజూరులో జాప్యం జరుగుతుండటంతో జిల్లా కలెక్టర్కు తెలిపారు. దీంతో జిల్లా కలెక్టర్ తమీమ్ అన్సారియా ఆదేశాలతో జాయింట్ కలెక్టర్ ఆర్ గోపాల క్రిష్ణ వెలుగు వారి పాలెం, నాగంబొట్ల పాలెం, సోమవర ప్పాడు లలో 489, 325, 229 సర్వే నంబర్లలోని భూములను పరిశీలించి జాప్యానికి గల కారణాలను నివేదించాలని తహసీల్దార్ సంజీవ రావు ను ఆదేశించారు.

రేపు రైతుసంఘం ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా

విశాలాంధ్ర - మార్టూరు : రైతాంగ సమస్యల పరిష్కారం కోసం ఈనెల 16వ తేదీ ఉదయం 10 గంటలకు మండల తహసీల్దార్ కార్యాలయం వద్ద నిర్వహించనున్న ధర్నాలో రైతులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని మండల రైతు సంఘం అధ్యక్ష, కార్యదర్శులు సాంబశివరావు, కృష్ణ మూర్తిలు శనివారం ఒక ప్రకటనలో పిలుపునిచ్చారు. సుదీర్ఘకాలంగా రైతు సమస్యలపై పోరాడుతున్న ఢిల్లీ రైతుల ఉద్యమ స్ఫూర్తితో స్వామినాథన్ కమిషన్ సిఫార్సులు అమలు చేయాలని, రికార్డులలో రెవెన్యూ సమస్యలు పరిష్కరించటం, అన్నదాత సుఖీభవ వెంటనే విడుదల చేయాలన్నారు. కౌలు రైతులకు గుర్తింపు కార్డులు తదితర సమస్యలపై నిర్వహించనున్న ధర్నా కార్యక్రమంలో మండల రైతులు పాల్గొని జయప్రదం చేయాలని వారు కోరారు.

సలగలకు శుభాకాంక్షలు

విశాలాంధ్ర - బాపట్ల టౌన్ : బాపుడా చైర్మన్‌గా ప్రమాణ స్వీకారం చేయబోతున్న ప్రముఖ సామాజిక సేవకులు సలగల రాజశేఖర్‌ని సమాజవాది పార్టీ జిల్లా అధ్యక్షులు మేధా శ్రీనివాసరావు పార్టీ నాయకులు మర్యాద పూర్వకంగా కలసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సాల్వేషన్ ఆర్మీ విలియం బూత్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ దాసరి శ్యామ్ లివింగ్ స్టన్, ఆనందరావు, కాంద్రు శరత్ కుమార్, దర్శి భాస్కరరావు, మోర్ల చిన వెంకటేశ్వరరావు, కొమ్మన బోయిన వెంకట ఫణీంద్ర కుమార్, తదితరులు ఆయనకు కలిసి దుశాలువాలలో సన్మానించి ఆత్మీయ అభినందనలు తెలిపారు.

బీసీ సంక్షేమ సంఘం గిద్దలూరు మండల అధ్యక్షుడిగా సారె శివయ్య

విశాలాంధ్ర-గిద్దలూరు : బీసీ సంక్షేమ సంఘం గిద్దలూరు మండల అధ్యక్షుడిగా సారె శివయ్యను నియమించినట్లు నియోజకవర్గ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ లాకా వెంగళరావు యాదవ్ ఆదేశాల మేరకు నియమించి నియామకపత్రం అందజేసినట్లు ఆయన తెలిపారు.

అయ్యప్ప భక్తులకు అన్నదానం

విశాలాంధ్ర-గిద్దలూరు : పట్టణానికి చెందిన టిడిపి నాయకులు,మండల బలిజ సంఘం మాజీ అధ్యక్షులు యల్లా శ్రీనివాసులు శుక్రవారం అయ్యప్ప భక్తులకు అన్నదానం ఏర్పాటు చేశారు. కార్యక్రమంలో ముఖ్య అతిథి గా భారతీయ జనతా పార్టీ పట్టణ అధ్యక్షులు అపిసెట్టి ఉదయ్ శంకర్, భారతీయ జనతా పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు భవనాసి వెంకట రామాంజనేయులు,టిడిపి నాయకులు ఎల్లా ఉదయ్ కిరణ్, ఎల్లా రఘు వంశీ,పసుపులేటి శ్రీనివాసులు,నర్రి రెడ్డి,అబ్బు ఓబయ్య,రఘుపతి మోహన్,నరసింహ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.